మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేకరులు కావలెను.
(అనుభవం గల వారికి ప్రాధాన్యత)
ప్రజావాణి
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 25.03.2026 | సంపుటి : 01 | సంచిక : 78 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 25.03.2026 | Volume : 01 | Issue : 78 | Pages : 08 | Cost : 2/- |

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

**వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది**

**దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,మార్చి 24 :** దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నాయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు మిగతా2లో...



## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

**కొనుగోలుదారు అఫ్పిడవిట్ ఇస్తే సరిపోతుంది**

**దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76**

**శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్,మార్చి 24 :** రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖా స్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్పిడవిట్ తీసుకో వాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్య లు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో మిగతా2లో...

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

● మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక ● ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదిరింపులు



2లో

## ఇవి వాహనాలపై 20-శాతం డిస్కౌంట్

● పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు ● ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు ● రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్,మార్చి 24 :** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నా మని వివరించారు. మంగళ వారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ మిగతా2లో...

## బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

**ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు**

**విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా**

**మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా**

**బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా**

**బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు**

**గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా**

**బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు**



**హైదరాబాద్,మార్చి 24 :** బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం మిగతా2లో...



## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

**పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్**

**నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి**

**తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన**

**నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు**

**జగిత్యాల,మార్చి 24 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ ఉద్దండుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానంపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్‌ను పార్టీలోకి చేర్చుకోవడం, ఆ తర్వాత జిల్లాలో తనకు ప్రాధా న్యత తగ్గడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేస్తానని మిగతా2లో...



## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

**- అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ**

**అమరావతి, 24 :** అమరా వతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడి యోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మా ణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపి స్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగ పూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపు గానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు మిగతా2లో...

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

**- ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్**



2లో

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

**క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు**

**క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు**

**హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు**

**ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ,మార్చి 24 :** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తర వాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు మిగతా2లో...





## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

**- మండిపడ్డ విపక్ష నేత రాహుల్**

**న్యూఢిల్లీ,మార్చి 24 :** పశ్చిమాసియా ఉద్రి క్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా మిగతా2లో...

మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ




## బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు.

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయ ండి.. మా లెజిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవా ల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెన క్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగు తాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయి ంచడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాం ట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యా ంగ సోదర సోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలి పెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం.

## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగు తున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

**న్యూఢిల్లీ,మార్చి 24 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినప్పుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే ఆది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరుకాకపోవచ్చని చెప్పారు.

## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రకటించడంతో, కాంగ్రెస్ అధిష్ఠానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా పార్టీ కండువా కప్పే ప్రయత్నం చేయగా... "జరిగిన అవమానం చాలు.. ఇక ఈ కండువా వద్దు" అంటూ జీవన్ రెడ్డి సున్నితంగా తిరస్కరించడం అంరినీ షాక్ కు గురిచేసింది. మరోవైపు, జీవన్ రెడ్డికి ఒకప్పుడు అత్యంత సన్నిహితుడిగా ఉండి, ఇప్పుడు ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి తిరుగుతున్న డీసీసీ అధ్యక్షుడు నందయ్యను లోపలికి రానివ్వకుండా జీవన్ రెడ్డి అనుచరులు అడ్డుకున్నారు. దీంతో ఆయన అక్కడి నుంచి వెనుదిరగాల్సి వచ్చింది.

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్,మార్చి 24 :**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

(మొదటి పేజీ తరువాయి)

కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగళశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

**న్యూఢిల్లీ,మార్చి 24 :** దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొం టూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయి తే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్త్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయ పడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరు కున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చి ందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.



## లొంగిపోయిన మావోయిస్ట్ నేత పాపారావు

**బీజాపూర్,మార్చి 24 :** మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుం టున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**● జిల్లా కలెక్టర్ హరిత**

**కొమ్మరం బీం ఆసిఫాబాద్ జిల్లా మార్చి: 24** వైద్యం కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరు, మందుల నిల్వల గదిని, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన, అనుమతి, లేకుండా గైర్ హాజరు అయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు పట్టిక, మెను పట్టిక, సరుకుల నిల్వల గది,వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మెను ప్రకారం పెట్టాలన్నారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందించి, విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో



బోధించాలన్నారు. అంతకుముందు మండలంలోని బొంబాయి గూడా గ్రామంలో గల ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలిని ఎంతమంది గర్భిణీ స్రీలు వున్నారు. వారిలో డెలివరీకి ఎంతమంది ఉన్నారు. వారికి క్రమం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయురాలిని ఆదేశించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా శ్యాం, మామ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎంపీ యు పి ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు



రిజిస్టరును పరిశీలించారు. విద్యార్థులు 100% పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారం అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి చే జారీ చేయునైనది.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు ఆహ్వానం



**వడ్లూరు:ప్రజావాణి మార్చి :24** కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఈరోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో ఈనెల 27న వడ్లూరు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారిని, ఆహ్వానించిన, వడ్లూర్ 1వ వార్డు కౌన్సిలర్ గడ్డమీది మహేష్,ఈ కార్యక్రమంలో, కందం నారాయణ, జువ్వాడి సంతోష్, నారాయణ, మహేందర్, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ముదాశీ నర్సింలు, ఈశ్వర్, రాజు,గెల్లా మహేష్, సాగర్, ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థికి పాముకాటు భయాందోళనలో తోటి విద్యార్థులు

**ప్రజావాణి మార్చి:24** కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి పరిధిలోని సరంపల్లిలో.తాజాగా మంగళవారం గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. ఈ ఘటన కామారెడ్డి .పరిధిలోని సరంపల్లి గ్రామం వద్ద ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. గాంధారి మండలం .జెమిని తండాకు చెందిన బానోత్ చరణ్ ట్రైబల్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. స్టడీ అవర్స్? సమయంలో..ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు . కొనసాగుతుండగా విద్యార్థులకు స్టడీ అవర్స్ జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం టీ బ్రేక్ ఇవ్వగా బయటకు వచ్చిన



చరణ్?ను పాఠశాల గ్రౌండ్?లో పాము కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జీజీహెచ్?కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టుగా తెలుస్తోంది. పరీక్షలు జరుగుతున్న వేళ విద్యార్థి పాముకాటుకు గురికావడంతో విద్యార్థుల్లో భయం నెలకొంది."

# పిట్లం మండలంలో చిల్లర్గీ జిల్లా పరిషత్ పాఠశాలలో మైనర్లపై జరుగు నేరాలు ప్రేమలు మోసాలు సైబరు నేరాలు

**● వేసవి కాలంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై అవగాహన కార్యక్రమం**

**ప్రజావాణి మార్చి :24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశాను సారం పిట్లం సబ్-ఇన్స్పెక్టర్ .వెంకటరావు చూచన మేరకులి పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం షి టీమ్ నం 8712686094 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మానవ అక్రమ రవాణా గురించి వివరించడం మైనది మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని.తల్లి





తండ్రులు చెప్పినట్టు వినాలని పోలీస్ కళా బృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కాని స్టేబుల్ యు.శేషరావు పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమె



నది.ఈకార్యక్రమంలో పిట్లం హెడ్ కానిస్టేబుల్ ఖ.శ్రీనివాస్. బాన్సువాడ షి టీమ్.సభ్యులు PC.అనిల్ WPC.పార్వతి PC.రాజేంద్ర కుమార్ హెడ్ మాస్టర్ హరిసింగ్ మరియు ఉపధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# లాజిక్ కంప్యూటర్స్ వార్షికోత్సవంలో పాల్గొన్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.....





**మార్చి 24 ప్రజావాణి** చేగుంట మండలం లాజిక్ కంప్యూటర్స్ ఇన్స్టిట్యూట్ 17వ వార్షికోత్సవంలో పాల్గొన్న చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.చేగుంట లాజిక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థపాకుడు షైక్ ఆరిఫ్ 16 ఏటా పూర్తి చేసుకుని 17 ఏటా అడుగు పెడుతున్న సందర్భంగా మాట్లాడుతూ ఇన్స్టిట్యూట్లో ఎంతో మంది సాంకేతికవిద్య పరిజ్ఞానం పైన విద్య నేర్పిస్తూ ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ విద్యతో ఫొటోపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది.చేగుంట మరియు శంకరంపేట్ మండలంలో స్థాపించబడిన కంపెనీ లో కంప్యూటర్ ఆపరేటర్ గా జాబ్ చేస్తున్న విద్యార్థులను చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అని గర్వాంగా తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో చేగుంట నూతనంగా ఏనుకున్న పాలక వర్గ సభ్యులు సర్పంచ్ స్రవంతి సతీష్,ఉప సర్పంచ్ రఫీ మరియు వార్డ్ మెంబెర్స్ బ్రిలియంట్ స్కూల్ కరెస్పాండెంట్ డి.కృష్ణకుమార్,శ్రీను,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి మెరిట్ హైస్కూల్‌లో 'పిల్లల రక్షణ - డ్రగ్స్ నిర్మూలన'పై అవగాహన సదస్సు

**ముదిగొండ, మార్చి 24 ప్రజావాణి:**నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య పిలుపునిచ్చారు. ముదిగొండ మండల పరిధిలోని సాయి మెరిట్ హైస్కూల్‌లో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యార్థుల భద్రత మరియు డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.

మత్తుకు దూరం – భవిష్యత్తుకు ఆధారం

ఈ సందర్భంగా కందుల శంకరయ్య మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను, అవి కుటుంబాలపై చూపే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించారు.





పిల్లల భద్రతలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర

పిల్లల రక్షణ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థులు తమ పాఠశాల పరిసరాల్లో గానీ, బయట గానీ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పెద్దలకు సమాచారం అందించాలని సూచించారు. అపరిచితులు ఇచ్చే వస్తువులకు, తినుబండారాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.



విద్యార్థుల ప్రతిజ్ఞ.

అనంతరం విద్యార్థులందరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పట్టుదలతో కృషి చేస్తామని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఇలాంటి చైతన్య కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచుతాయనీ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**మార్చి 24ప్రజావాణి** దుబ్బాక నియోజకవర్గం ఆపదలో ఉన్నవారికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు అండగా నిలుస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. సీఎం సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన గ్రామానికి చెందిన ఓలపు రాములుకు రూ.60,000, మిద్దె నర్సవ్వకు రూ.25,500 చెక్కులను గ్రామ సర్పంచ్ బండారి కవిత స్వామిగౌడ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేసుకున్న పేదలకు అండగా సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, పిట్ల వెంకటేష్, కల్లెపు నవీన్, నారాయణ, స్వామి, రాజు తదితరులున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

**● యూటీయఫ్ రణ భేరి 3.O ధర్నా శిబిరం డిమాండ్.**

**ప్రజావాణి ప్రతినిధి చింతూరు మండలం, మార్చి 24:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ చింతూరు మండలం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఖీ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒక రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి. ముత్త య్య అధ్యక్షతన వహించారు. రణ భేరి 3.ా రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వకాలంలో 11వ పిఆర్ సి అమలుతోబాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడం లో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టాలకు గురి కావలిసిన వచ్చిందని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని, కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు నెర వేరుస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశించి,నమ్మరాని తెలిపారు.ఉద్యోగులకు 12వ పి ఆర్ సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇంత వరకు 12వ పి ఆర్ సి కమిటీ కి కమీషనర్ ని నియమించలేదని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేయాలనీ, 29% ఇంటిరిమ్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, బకాయి పడ్డ డీ. ఏ లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయల రణ భేరి 3.O ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష కు







సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ ఒక రోజు జరిగిన నిరాహార దీక్షలో నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కన్నారావు, కె. శ్రీనివాస్, బి. ముత్తయ్య, సోమరాజు, జగదీష్, యన్. రామకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు యస్. నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ, వాసు, ప్రసాద్, ప్రభాకర్, బ్రాహ్మయ్య, లలిత, తులసి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు చిచ్చడి. మురళి, ఎం. పి. పి ఎస్ అమల, చట్టి, చిడుమూరు పంచాయతీ సర్పంచ్ లు, ఎస్. ఎఫ్. ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కూమర్, సీఐటీయు మండల కార్యదర్శి పి. లక్ష్మణ్ లు వారి గంగాదేవి, బాబు, రాజేంద్ర ప్రసాద్, సుజాత, సత్య, ప్రమీల, ధనలక్ష్మి, భీమయ్య, వివేక్, అరుణ్, చందుశ్రీనివాస్, గౌతమీ, రాంప్రసాద్, వీర్రాజు, పాపారావు, లచ్చి రెడ్డి, మహతి, శాంతి కుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టీ .బి డే సందర్భంగా కూనవరం కూటురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి. 24 :**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం వరల్డ్ టీ.బి. డే సందర్భంగా కుటూరు, కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, మెడికల్ ఆఫీసర్స్ గారి ఆధ్వర్యంలో టీబీ ర్యాలీ చేయడం జరిగింది టీబి ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదేవిధంగా క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని, ప్రతిజ్ఞ చేయడం జరిగింది రెండు వారాల పైగా దగ్గు నీరసం రాత్రిపూట జ్వరం రావడం బరువు తగ్గుట దగ్గినప్పుడు కళ్లె పడటం మొదలగు లక్షణాలు ఉన్న ఎడల వెంటనే కళ్ళే పరీక్ష







చేయించుకోవాలనిక్షయ వ్యాధి వచ్చిన వ్యక్తి పూర్తి మందులు వాడి తగ్గించు కోవాలని, మందులను మధ్యలో మాని వేయకుండా వాడాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్, డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలియజేశారు ఈ ర్యాలీలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద స్కూల్లో చదువుతున్న "సోందే రిషిత శ్రీ వర్షిని" నవోదయ సీటు సాధించినది.





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి. 24.**పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ కూనవరం మండలం, చూచిరేవుల గూడెం గ్రామంలో" శ్రీ స్వామి వివేకానంద "స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న 'సోందే రిషిత శ్రీ వర్షిని" నవోదయ పరీక్షలో 89 మార్కులు సాధించి "నవోదయ సీట్" పొందినది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్కూల్ ప్రధానోపాధ్యాయులు "కాకునూరు కృష్ణార్జునరావు" ఆమెను అభినందిస్తూ... నా దగ్గర కోచింగ్ తీసుకొని సీటు సాధించినందుకు చాలా గర్వంగా ఉందని.. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్...



**ప్రజావాణి దేవరకద్ర :** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగరాల గ్రామానికి చెందిన బోయ శ్రీహరి భార్య లక్ష్మి మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ నాగమ్మ సాయిలు రూ. 10 వేలను బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరహరి, నాయకులు జనార్దన్ గౌడ్, యాదగిరి రెడ్డి, దాసు, కురుమూర్తి, నరేష్, శివ, కొండన్న, చిన్న సాయన్న తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ వైస్ చైర్మన్ జావేద్ నీ
- ఆహ్వానించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలి రామారావు



**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి):**అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో జరుగబోయే బ్రహ్మోత్సవాలకు రాగలరని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జ్ఞాపికతో అందించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలి రామారావు ఆలయ ధర్మకర్తలు ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పక్షాన పరిశుద్యం భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి విషయంలో మరే విషయాలలోనైనా మేము మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా అందుబాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు పల్లపు రవి ని పోలీస్ లు ముందస్తు గా అరెస్ట్



**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వడ్డెరల ఆత్మ కోసం అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న వడ్డెర సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లపు రవి ని పోలీస్ లు ముందస్తు గా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎన్ని అక్రమ అరెస్ట్ లు చేసిన వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేవరకు మా పోరాటం ఆగదు అని అన్నారు. అలాగే వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు 3 రోజుల శిక్షణ...

- ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.
- జనగణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:**జనగణన-2027 ఫేస్-1 గృహాల జాబితా , గృహ గణన నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు , జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం లోమూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర హాజరై , నూతనంగా ఎంపికైన వారికి పలు కీలక సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్ , ఛార్జ్ క్లర్క్ లకు శిక్షణ కార్యక్రమం నేటి నుంచి మూడు రోజుల (24 నుంచి 26) పాటు ఉంటుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లడుతూ జనగణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేసే విధానాన్ని , అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని , డేటా సేకరణలో పార దర్శకత పై , ఇతర వివరాలపై మీరందరూ ఈ శిక్షణలో ప్రతి అంశాన్ని బాగా నేర్చు కోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం






**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి24.:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పై ఈరోజు ఉదయం 09:30 గం. ల నుండి సాయంత్రం 05:30 గం.ల వరకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ శ్రీమతి పాయం రంగమ్మ గారు, అందరూ గ్రామపంచాయతీ సర్పంచ్ లు ఎం.పీ.టీ.సీ లు ఎస్ హెచ్ జీ మెంబర్లు, అందరూ మండల స్థాయి అధికారులు, ఎం పి డి ఓ శ్రీ ఆశీర్వాదం, డి వై ఎం పిడి ఓ ఎం వి ఎస్ ఎస్ జగన్నాదరావు, జి ఎస్ దా ఎస్ ఆఫీసర్ ఎం వి ఎస్ ప్రసాద్,అందరూ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం ముగియనున్నందున సర్పంచ్ లను శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీపీ శ్రీమతి పాయం రంగమ్మ గారు మాట్లాడుతూ సర్పంచ్లు గ్రామపంచాయతీ అ భివృద్ధికి ఎంతగానో కృషి చేయడం జరిగిందని వారి కృషి అందరికీ ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది

## భూ నిర్వాసితుల లే అవుట్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

- పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల పనులు పరిశీలన.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వా పూర్ రిజర్వాయర్‌కు సంబంధించి పునరావాసం , పునర్వ్యవస్థీకరణ (ఆర్ అండ్ ఆర్) ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్న బి.ఎన్. తిమ్మాపురం , లప్పానాయక్ తండా లే అవుట్‌లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి లతో కలసి మంగళవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ లే అవుట్‌లో కొనసాగుతున్న మరియు పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకుని , ఇంకా ప్రారంభిం చాల్సిన పనులను తక్షణమే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను కోరారు. నివసించే ప్రజలకు అవసరమైన రహదారు లు , విద్యుత్ , తాగునీరు వంటి సౌకర్యాలను త్వరితగతిన అందించాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు , వాటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవు తుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. కాలనీలోకి వెళ్లే మట్టి రహదారులను చదును చేసి,రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం తహసీల్దార్ జగన్మోహన్ ప్రసాద్ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయయాత్ర ర్యాలీ సన్నాహక సమావేశం...

- బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక మద్ది నరసింహా రెడ్డి గార్డెన్స్ లో మంగళవారం రోజు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ మాట్లాడుతూ త్యాగమయ జీవితంలో మానవ సమాజానికి ఆదర్శమూర్తిగా కొని యాడబడుతూ చిరంజీవిగా నిలిచిన , వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ సందర్భంగా ధర్మ రక్షణలో హనుమంతుడు చూపిన దారిలో రామరాజ్య స్థాపనకై అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. యాదాద్రి జిల్లా బజరంగ్ దళ్ కన్వీనర్ బింగి భరత్ కుమార్ మాట్లాడుతూ హనుమంతుడి ని ఆదర్శంగా తీసుకొని భువనగిరి పట్టణంలో ఏప్రిల్ 2 గురువారం రోజు జరగ బోయే ర్యాలీలో నేటి యువత కదిలి వచ్చి శక్తి ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్ , విభాగ్ సహకార్యవహ తాడెం పాండుజి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ , టిఆర్ఎస్ కౌన్సిలర్ నాకోటి నరేష్ , హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి దేవరకొండ నరసింహా చారి , విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపు నూరి మనోహర్ , సుక్కల శ్రీశైలం యాదవ్ , కోశాధికారి చామ రవీందర్ , జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి , లీగల్ కన్వీనర్ సెల్వేర్ , సత్సంగ్ ప్రముఖ్ పెద్దగాని శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ , బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , సుర్వి శ్రీనివాస్ , ఉడుత భాస్కర్ , సత్సంగ్ ప్రముఖ్ వాళ్ళబోజు సతీష్, బజరంగ్ దళ్ పాదరాజు మనోజ్ , మేకల భాను జిల్లా గౌరక్ష ప్రముఖ్ నమిలే నవీన్, పట్టణ కన్వీనర్ జడల అక్షయ్, పొన్నాల వినయ్, పూర్తి సమయ కార్యకర్త పూస శ్రీనివాస్, ఏబీవీపీ సుర్వి మణికంఠ, శ్రీరామోజు ఆనంద్ రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా ఆన్లైన్ ద్వారా నే చేపట్టాలి...

- సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:**జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారా నే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ , వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ , ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ జిల్లాలో ఇసుక సరఫరా , వినియోగం , నిల్వలు , రవాణా తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం,ప్రభుత్వ అవసరాల కోసం అవసర మైన ఇసుక ను పూర్తిగా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందు బాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే , ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థ వంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వ హించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్ , ఇరిగేషన్ యస్ ఈ రవీందర్ , జిల్లా రవాణా అధికారి హరికృష్ణా , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండల జయంతోత్సవాల కమిటీ ఎన్నిక

- చైర్మన్‌గా చెన్న కుమారస్వామి ఏకగ్రీవం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మార్చి 24 (ప్రజావాణి):**స్వతంత్ర భారతావనిలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక అసమానతల రూపుమాపడానికి కృషి చేసిన మహనీయుల జయంతోత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఎండపల్లి మండలంలో సన్నాహాలు మొదలయ్యాయి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాల పురస్కరించుకుని, మంగళవారం రాజారాంపల్లి గ్రామంలోని ఎస్.ఆర్. గార్డెన్‌లో అన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల జయంతి ఉత్సవాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ చైర్మన్‌గా కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమారస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కుమారస్వామి మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, ఏప్రిల్ మాసంలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకల ద్వారా మహనీయుల స్ఫూర్తిని రాబోయే తరాలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కమిటీలోని ఇతర సభ్యులు, బాధ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మంతెన లక్ష్మణ్, కోడి గంగయ్య, చుంచు మల్లేష్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల తిరుపతి, చీమల కనకయ్య, దూడ భూమయ్య.ప్రధాన కార్యదర్శులు మంతెన సంజీవ్, దేవి రవీందర్.ముఖ్య సలహాదారులు గజ్జల రాజేశం, వడ్కపురం రవి, నేతరి మల్లేశం, ఆరెల్లి మహేష్, చొప్పదండి లక్ష్మణ్.సలహాదారులు బోయిని మధు, ఆరెల్లి అనిల్. కోశాధికారి వడ్కపురం అశోక్, సంయుక్త కార్యదర్శులు బెంబడి నరేష్, ఓరగంటి నగేష్, దావుల అనిల్.సహాయ కార్యదర్శులు చిలుక అనిల్, మంతెన స్వామి, ఉప్పులేటి మారుతి, పాక రవీందర్ ప్రచార కార్యదర్శులు గౌరీ చిరంజీవి, జంగిలి హనుమాన్లు, దొనకొండ శంకర్, కనుకుట్ల రఘువర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మన్నె జితేందర్, గుమ్మడి లక్ష్మీనారాయణ, చిన్న సత్తయ్య, కుశనపల్లి రాయమల్లు, దూటా శ్రీనివాస్ వివిధ దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్....



**మార్చి 24 నర్సింగ్ మండలం ప్రజావాణి :**నర్సింగ్ మండలంలోని వల్లూరు గ్రామంలో అనందాసు నర్సింలు కళావతి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ గుప్తా. ఈ కార్యక్రమానికి ఆనందాస్ రాజు వార్డు సభ్యుడు తదితరులు పాల్గొన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ గుప్తా గారికి మాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లూరు గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ కు శాలువాతో సన్మానించారు.

# రబీ సీజన్ కి ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలి...

- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:**రబీ సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వ్యవసాయ , మార్కెట్ , రవాణా , గ్రామీణాభివృద్ధి , కో-ఆపరేటివ్ , మిల్లర్లు తదితర శాఖల అధికారులతో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా కేంద్రాలకు వచ్చే ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు.



అన్ని కేంద్రాల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా త్రాగునీరు కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్రాలకు ఏ రోజు వచ్చే ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగి ,అదేరోజు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మిల్లర్లు లోడింగ్ ధాన్యంను వెంటనే తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే టార్పాలిన్లు , ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు , గన్నీ సంచులు , వెయింగ్ మెషీన్ లు , తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందు బాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాల చే ఆకస్మిక తనిఖీలు చేపట్టి కొనుగోలు ప్రక్రియను పర్య వేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , సివిల్ సప్లై మేనేజర్ హరి కృష్ణ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సివిల్ సప్లై అధికారి రోజారాణి , జిల్లా వ్యవసాయ అధికారి రమణ రెడ్డి , జిల్లా తూనిక , కొలతల అధికారి వెంకటేష్ , జిల్లా కోపరేటివ్ అధికారి మురళి, మిల్లర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం నిందితునికి 7 ఏళ జైలు శిక్ష

- మహిళలు చిన్నారి బాలికలపై దురుసుగా అత్యాచారానికి ప్రయత్నించిన కఠిన శిక్షలు తప్పవు
- వనపర్తి జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**నేరం రుజువై కఠిన శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవు న్యాయం జరిగే వరకు పోలీసుల కృషి నిరంతరం కొనసాగుతుంది గోపాల్‌పేట్ మండలం, ఏదుల గ్రామం 31-10-2023 రాత్రి, బాధిత మైనర్ బాలిక తన పొలం వద్ద మోటర్ ఆఫ్ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన నిందితుడు సింగం శివుడు తండ్రి: పుల్లయ్య బలవంతంగా ఆమెను పక్కకు తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు.బాధితురాలు ధైర్యంగా ప్రతిఘటించి అక్కడి నుండి తప్పించుకొని, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది గోపాల్ పేట్ ఎస్సై, వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి



సమగ్ర విచారణ చేపట్టి ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి సంఘటన స్థల పరిశీలించి సాంకేతిక ఆధారాల సేకరణ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారుప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాసాచారి బలమైన వాదనలు వినిపించగా, కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితునికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పాటు 20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరిం చారు ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన ప్రస్తుత ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి, కె. సత్యం కోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్,పబ్లిక్ ప్రాసిక్యూటర్,అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రత మా మొదటి ప్రాధాన్యత. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి పోలీసు శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని సమాజంలో నేరాలకు తావులేకుండా అందరూ చట్టానికి లోబడి సహకరించాలి

# క్షయ రహిత సమాజం కోసం సమగ్ర కృషి అవసరం

**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 24:**ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా చౌడేపల్లి మండలంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలో ఆరోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజల్లో క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీల మాధవి, మరియు మండల వైద్యాధికారి మోనా మాట్లాడుతూ "క్షయ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్మూలన కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు



చేయించుకోవాలని సూచించారు. వారు మరింతగా మాట్లాడుతూ, క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే పూర్తి ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం గడపవచ్చని చెప్పారు. మందులు మధ్యలో ఆపకుండా పూర్తి కోర్సు తీసుకోవడం అత్యంత ముఖ్యమని వివరించారు.ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానం గురించి వివరించారు. ప్రజలు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# మందస లో జనశక్తి పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సభ జరిగింది..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**మందస మండలంలో కుడుమ సాయి గ్రామంలో భగత్సింగ్ ,సుఖదేవ్ ,రాజగురు లకు సిపిఐ యంయల్ జనశక్తి జిల్లా నాయకులు కోనేరు రమేష్ మాట్లాడుతూ తెల్లవాడు నాడు నిన్ను భగత్ సింగువన్నాడు నల్లవాడు నేడు నిన్ను నక్సలైటువంటుండు ఎల్లవారు రేపు నిన్ను వేగు చుక్కవంటారు" మహాకవి శ్రీశ్రీ అన్నమాటలు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ కు మరణం లేదని చాటి చెబుతున్న అక్షరసత్యాలు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం - సోషలిజం అంటూ ఆయన చేసిన త్యాగాలు పూర్తిగా సిద్ధించలేదు. అందుకే భగత్ సింగ్ నేటితరం తిరుగుబాటుదారుడిగా, భవిష్యత్తు ఆశాజ్యోతిగా ఇంకా వెలుగుతూనే ఉన్నాడు. షహీద్-ఎ-ఆజం గొప్ప అమరవీరుడుగా దేశ ప్రజల విప్లవ జేజేలందుకుంటున్నారు. అమెరికా- ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదుల అధర్మ యుద్ధాలు మన వంటగదుల మంటలను ఆర్పేస్తూ, కడుపు మంటలు రగిలిస్తున్న కాలమిది. యుద్ధాలు, దోపిడీలు, అసమానతలు లేని సమాజం కోసం సంఘర్శిస్తున్న వారిని కడతేరుస్తున్న దుర్మార్గపు కాలమిది. పొరుగు దేశం పైన అమెరికా- ఇజ్రాయిల్ దండయాత్రను సైతం



ఖండించలేని అస్వతంత్ర పాలకుల "స్వాతంత్ర్యం" మనది. సరిగ్గా యుద్ధభారం ముంచెత్తుతున్న ఈ సమయంలో కామ్రేడ్ షహీద్ భగత్సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సామ్రాజ్యవాద అధర్మ యుద్ధంపై ఊరూరా ప్రదర్శనలు జరుపుకుందాం. షహీద్ భగత్సింగ్, సుఖేవ్, రాజ్గురుల స్మృతిలో దేశానికి నిజమైన స్వాతంత్ర్యం, సమ సమాజ లక్ష్యంగా పోరాడి అమరులైన వారందరినీ స్మరించుకుందాం. బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలో కేరళలోని కయ్యూరులో కమ్యూనిస్టు రాజకీయాలతో ప్రేరణ పొంది పోరాడిన నలుగురు యువకులు మడతిల్ అప్ప,



కొయతట్టల్ అబూ బకర్, చిరుకండన్, పొడవర కున్హంబు నాయర్లను ఉరితీశారు. మరో ముక్కుపచ్చలారని బాలుడు చూరికన్నన్ (మైనారిటీ తీరలేదని) కు యావజ్జీవిత శిక్ష విధించారు. స్వాతంత్ర్య సమరంలో, విప్లవోద్యమంలో అమరులైన వారందరినీ స్మరించుకుందామనిసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర నారాయణ,గిరజన సంఘం శక్తి అద్యక్షులు నర్శింగ్ రావు, సవర ఈశ్వరరావు,చిన్నిక్రిష్ణ, సవర భీమరాజు,ధర్మరాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్- కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి24:**ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన,సులభంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,2026 మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే వీలు ఈ వేదిక ద్వారా లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న వివాదాలు, ట్రాఫిక్ చలానాలు,మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు మరియు కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను సులభంగా



పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు.దీని ద్వారా ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గి,సమయం మరియు వ్యయం రెండూ ఆదా అవుతాయని వివరించారు.లోక్ అదాలత్ అనేది శాంతియుత,రాజీ మార్గంలో జరిగే పరిష్కార ప్రక్రియ కావడంతో,ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈ విధానం ద్వారా కోర్టు కేసులు త్వరగా ముగిసి,ప్రజల మధ్య మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆమె ఆకాంక్షించారు. న్యాయం త్వరగా అందించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని,కావున పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ,కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## మూగజీవులకు టీకాలు కచ్చితంగా వేయించాలి:వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ గుప్తా.....

- పశువులకు టీకాలు వేసిన వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ గుప్తా.....



**మార్చి 24 నర్సింగ్ మండలం ప్రజావాణి** నార్సింగ్ మండలంలోని వల్లూరు గ్రామంలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వల్లూరు గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆనందాస్ రాజు, పంచాయతీ సెక్రెటరీ అంజిరెడ్డి,ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,వల్లూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట మత్తు...కుటుంబాల చిత్తు

- యువత దారితప్పి ఆర్థిక సంక్షోభం..

**బెజ్జంకి,మార్చి 24(ప్రజావాణి ):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఓ గ్రామంలో పేకాట మత్తు రోజురోజుకు పెరిగి కుటుంబాలనే చిత్తు చేస్తున్న పరిస్థితి నెలకొంది.గ్రామానికి చెందిన యువకులు గుంపులుగా చేరి విచ్చలవిడిగా పేకాట ఆడుతూ తమ కుటుంబాల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 7 నుంచి 10 మంది



యువకులు తరచుగా ఒకచోట చేరి పేకాటలో మునిగిపోతుండడంతో ఆదాయం లేకపోయినా అప్పులు చేసి డబ్బులు కోల్పోతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.దీంతో కొన్ని కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని,కొందరు తమ ఆస్తులు అమ్ముకునే పరిస్థితి కూడా వస్తోందని గ్రామంలో వినిపిస్తోంది.గతంలో పేకాటలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుని జరిమానాలు విధించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు కనిపించడం లేదని,ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామంలో మరిన్ని కుటుంబాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రభుత్వం కఠిన హెచ్చరికలు జారీ చేసినా అవి అమలులో కనిపించడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.వెంటనే అధికారులు స్పందించి పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ట్రాక్టర్లు రిబెన్ కట్ చేసి ప్రారంభించిన చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్....



**మార్చి 24 చేగుంట మండలం ప్రజావాణి :**చేగుంట మండలంలోని రెడ్డిపల్లి శంభుని స్వామి నూతన ట్రాక్టర్లు రిబెన్ కట్ చేసి ప్రారంభించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ముత్యాలు,సిద్దయ్య,రవి తదితరులు పాల్గొని ప్రారంభించడం జరిగింది.

## కామారెడ్డి బస్ స్టాండ్ ఫుడ్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజావాణి మార్చి :24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు, కృత్రిమ రంగుల వాడకం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు.కామారెడ్డి బస్ స్టాండ్ ఫుడ్



సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు కామారెడ్డి పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు, కృత్రిమ రంగుల వాడకం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు.ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ బి.శిరిష, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి.విక్రం నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో, పలు ఫుడ్ సెంటర్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించని వైనం బయటపడింది. అలాగే, కొన్ని చోట్ల ఆరోగ్యానికి హానికరమైన కృత్రిమ రంగులను ఆహార పదార్థాలలో ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదు

- ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు లేవు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న టిడబ్ల్యూజేఎఫ్
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లాల బాధ్యులకు విజ్ఞప్తి
- టిడబ్ల్యూజేఎఫ్ మామిడి సోమయ్య, రాష్ట్ర కన్వీనర్




**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదు. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు లేవు. చిన్న మధ్య తరహా పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులేవు. పత్రికల ఎంపానల్మెంట్ లేదు.జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం ధోరణికి, బడ్జెట్ కేటాయింపులో జరిగిన వివక్షకు నిరసనగా ఈ నెల 25వ తేదీన"ఛలో హైదరాబాద్ ఐఅండ్ పీఆర్ ఆఫీస్"కార్యక్రమం నిర్వహిద్దాం. ఈ కార్యక్రమంలో మీ మీ జిల్లాల నుంచి ఎక్కువ మంది సభ్యులు పాల్గొనేటట్లు చూడాలి. ప్రతి జిల్లా నుంచి కనీసం 10 మంది ఖచ్చితంగా వచ్చేటట్లు చూడాలి. ఈ విషయంలో ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలి. ఈ నెల 25 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మాసబ్ ట్యాంక్ లోని ఐ డ పి ఆర్ ఆఫీస్(సమాచార భవన్)కు చేరుకోవాలి

# సిఎంని కలిసిన ఎంపీ కృష్ణయ్య పల్లగొర్ల మోదీ రాందేవ్...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:** అసెంబ్లీ సీఎం ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డిని మంగళ వారం రోజు కలిసిన బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ పలు విషయాల పై వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని , విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు విడుదల చేయాలని , నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని , ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ , నీలా వెంకటేష్ , జిల్ల పెల్లి అంజి , పి. సతీష్ లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక అక్రమ అరెస్టులు

- అక్రమ అరెస్టు చేయడం దీన్ని తీవ్రంగా ఖండిస్తూకొమ్ము నరేష్ బి ఆర్ ఎస్ వి టౌన్ ప్రెసిడెంట్





**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక అక్రమ అరెస్టులు విషయం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎలక్షన్ మేనిఫెస్టో చెప్పినట్టు ఇవ్వకుండా అక్రమ అరెస్టు చేయడం దీన్ని తీవ్రంగా ఖండిస్తూకొమ్ము నరేష్ బి ఆర్ ఎస్ వి టౌన్ ప్రెసిడెంట్ జమ్మికుంట వారు మాట్లాడుతూ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలో ఒకటి ఉద్యమకారులు కూడా గుర్తింపు కార్డు 250 ఇంటి స్థలం భూమి 25000 పెన్షన్ ప్రతి ఒక్క ఉద్యమకారులకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఎలక్షన్లు లో చెప్పడం జరిగినది ఇంతవరకు అమలు కాలేదు దానికోసం ఉద్యమకారుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి ఉండగా నిన్న రాత్రి పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం జరిగినది మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ఆ రోజున తెలంగాణ రావాలని ఉవ్వెత్తున ప్రతి ఒక్కరూ భరిగిరిసి కొట్లాడడం చావో రేవో తెలంగాణ వచ్చుడు అని ఈరోజు మీరు సీఎంగా ఉన్నారంటే అది ఉద్యమకారుల సహకారం తో వందలాది కేసులు పెట్టిన పువ్వెత్తున ఉద్యమించడం జరిగినది కాబట్టి మీరు ఇచ్చిన హామీలు రెండున్నర సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు నెరవేర్చలే కాబట్టి లేనియెడల మీరు గద్ద దింపే దాకా మరో ఉద్యమం మొదలవుతుందని చెప్పడం జరుగుతుంది కొమ్ము నరేష్ మాట్లాడడం జరిగినది

# మర్రికుంట కట్ట పోచమ్మ కు పట్టు వస్త్రాలు వార్డ్ కౌన్సిలర్ విభూ ది మహేశ్వరి

- వార్డ్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** మర్రి కుంటలోని కట్ట పోచమ్మ దేవాలయం స్థానిక కౌన్సిలర్ విభూతి మహేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రములు అలంకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు సాగర్ అమ్మవారి గుడిలో పూజలు చేస్తే మంచి శుభ కార్యాలు జరుగుతా యని వార్డ్ ప్రజలందరికీ మేలు జరుగుతుంది అని కౌన్సిలర్ కి చెప్పడంతో వెంటనే స్పందించి అమ్మవారికి పూజలు జరిపించడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చీర్ల జనార్దన్ 9వ వార్డ్ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు కాంగ్రెస్, పార్టీసీనియర్ నాయకులు చీర్ల రాములు చీర్ల దేవేందర్ గుంటి సుధాకర్ మోడల యాదగిరి గుడి పూజారి కృష్ణమ్మ ఎల్లమ్మ అంజనమ్మ శారదమ్మ వెంకటయ్య వీరందరూ కలిసి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది 9వ వార్డ్ ప్రజలందరికీ పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నాను

# చండూరు లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు :- బిఆర్ఎస్ పార్టీ



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి )చండూరు మార్చి 24:** నల్గొండ జిల్లా,చండూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు ఆర్డీవో కార్యాలయంలో డీఏవో పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆధునిక వసతులతో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించనుండగా. ఈ బడులు ప్రీ-ప్రైమరీ నుండి 12 (కేజీ టు పీజి) తరగతులకు విస్తరిస్తాయి. ఈ పాఠశాలల్లో ఏఐ బోధన, ఉచిత అల్పాహారం మరియు పూర్తి స్టూడెంట్ కిట్‌లు, అందిస్తూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం, సంతోషకరమని అన్నారు. ఈపథకం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు, అత్యాధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ మరియు క్రీడా ప్రాంగణం కల్పిస్తారు.కాబట్టి ఈ తరహా స్కూల్ కోసం మన చండూరు హైస్కూల్ అన్ని విధాల అర్హత కలిగి ఉన్నది. మన నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్స్, గురుకులం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్య అందిస్తున్నారు. ఒక్క చండూరు మండల కేంద్రంలోనే నాణ్యమైన వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాల లేనందున తెలంగాణ పబ్లిక్ స్కూల్ చండూరు లో ఏర్పాటు కోసం చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపార్టీ సతీష్, చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక విభాగం అధ్యక్షులు చొప్పరి దశరథ యాదవ్, కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, కర్నాటి మల్లేష్,ఇరిగి గురునాథం, ఇరిగి రామకృష్ణ, ఇడికోజు నాగరాజు, రాపోలు జగదీష్, ఎండి గౌస్, ఎండి అబ్దుల్, నాగార్జున,భూతరాజు వెంకన్న, పడసనబోయిన పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పట్టుదల ఫలితం...

- అజిలాపూర్ లో రూ. 32 కోట్ల లిఫ్ట్ పనులకు శ్రీకారం...
- ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన పనులు....
- హాజరుకానున్న మంత్రులు...
- రైతుల దశాబ్దాల సమస్యకు చెక్
- శంకుస్థాపన పనులను పరిశీలించిన అధికారులు, నాయకులు..





దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామానికి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో రూ.32 కోట్ల వ్యయంతో కోయిల్ సాగర్ ప్రాజెక్టు సమీపంలో ఎత్తిపోతల పథకాన్ని అమలు చేసేందుకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇటీవల పూర్తి కాగా,మంగళవారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి అజిలాపూర్ స్టేజి సమీపంలో శంకుస్థాపన కొరకై స్థలాన్ని పరిశీలించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు సమీపంలో ఉన్నప్పటికీ, ఎత్తైన భూభాగం కారణంగా ఆరు గ్రామాల రైతులు దశాబ్దాలుగా సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో ఈ సమస్యను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, గెలిచిన వెంటనే లిఫ్ట్ పనులు ప్రారంభిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లి, రూ.32 కోట్ల పరిపాలన అనుమతులను సాధించడం విశేషం.ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తికావడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవనున్నట్లు సమాచారం.ప్రాజెక్టు పూర్తయితే సుమారు 5 వేల ఎకరాలకు సాగునీరు అందనుండటంతో రైతులకు పెద్ద ఊరట కలగనుంది. వ్యవసాయ రంగానికి కొత్త ఊపు రానుంది. స్థల పరిశీలనలో ఏఈ హరిందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి, గ్రామ నాయకులు రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి విద్యార్థి మండల అధ్యక్షుడు పనస లింగస్వామి గౌడ్ బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు వీరమల్ల స్వామి గౌడ్ అరెస్ట్



**నల్లగొండ జిల్లా బ్యూరో ప్రజావాణి మార్చి 24** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో చండూరు బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పనస లింగస్వామి నీ వీరమల్ల స్వామి గౌడ్ ను పోలీసులు తెల్లవారుజామున వాళ్ల నివాసం వద్ద అదుపులోకి తీసుకొని చండూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు...కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బిఆర్ఎస్వి తీవ్రంగా ఖండించింది ఎన్నికల సమయంలో విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పిన 15% విద్యాకు నిధులు, 2 లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు, అలాగే నిరుద్యోగ భృతి స్కాలర్షిప్ ల విడుదల వంటి చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు వంటి పలు హామీలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది...ఈ హామీల అమలు కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయించుకున్న విద్యార్థి నాయకులను ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు... అదేవిధంగా, పోలీసులను ఉపయోగించి విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని రేవంత్ సర్కార్ కుట్ర పన్నుతోందని వారు తీవ్రంగా ఆరోపించారు విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుంది...ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్వి ఉద్యమం ఆగదు అని విద్యార్థుల పక్షాన నిరంతరం గట్టి గలానీ వినిపిస్తామని తెలిపారు. అరెస్టు అయిన విద్యార్థి నాయకులు చండూరు మున్సిపాలిటీ నాల్గవ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ బోయపల్లి సతీష్ తదితరులు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలి

- పిఆర్సి,పెండింగ్ డిఏలను విడుదల చేయాలి
- సిపిఎస్ ను రద్దు చేయాలి
- కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ ఇవ్వాలి, వారి సర్వీసును రెగ్యులర్రై చేయాలి





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 24):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో పాటు, ఉపాధ్యాయుల ఇతర ఆరు డిమాండ్ల సాధన కొరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం(ఐడిఓసి) ఎదుట మంగళవారం రోజు మధ్యాహ్నం రెండు గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శననుద్దేశించి టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హరిలాల్ నాయక్, జోగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అధికార పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా, రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు కనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పిఆర్సి ఫిట్మెంటును వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, 2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, టీచర్ల పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, విద్యా రంగంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేయాలని, వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని సిఆర్టిలకు, రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన అరకొర నిధులతో ప్రభుత్వ విద్యారంగాన్ని ఏ విధంగా బలోపేతం చేస్తారని, వెంటనే రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వ విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని, లేనిచో టిపిటిఎఫ్ ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దుచేసి వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి,వారికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. సిపిఎస్ అనేది ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక మహమ్మారిగా మారినందున సిపిఎస్ ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, అకడమిక్ సెల్ కన్వీనర్ ఎం.రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.మాధవరెడ్డి, బి.ప్రసాద్ రావు జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు, వి.సరియా, పి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శులు జి.భాగ్యరావు, ఎస్.కృష్ణ బాబు, జిల్లా కౌన్సిలర్స్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుసం వెంకటేశ్వర్లు, బి.వెంకట్ రామ్, పి.సర్వేశ్వరరావు, బి.రామరాజు, పి.సమ్మయ్య, బి.రవి, సుందర్, రామనాథం, శ్రీనివాస్, చెన్నారావు, పి.సత్యనారాయణ, చింత బుచ్చిరాములు, పూర్ణిమ, కవిత, కన్నమ్మ, టీ.ఇమ్మానియేల్ , బి.కస్నా నాయక్, బి.లింబ్యా, ప్రకాష్ రావు, ముత్తయ్య, శివ, రామకృష్ణ పాల్గొన్నారు.

# కాళాపూర్ గ్రామంలో భూ సేకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలు ప్రారంభం -సిపిఎం మద్దతు..





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,పరిగి,మార్చి24:** పరిగి మండలం కాళాపూర్ గ్రామంలో 487 ఎకరాల భూ సేకరణకు వ్యతిరేకంగా భూ నిర్వాసితులు,నిరాహార దీక్షలు ప్రారంభించారు.ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా గ్రామంలోని రైతుల భూములను సేకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.అయితే ఈ ప్రక్రియలో రైతుల అభిప్రాయం తీసుకోకపోవడం,గ్రామ సభ నిర్వహించకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా,భూ సేకరణకు ముందు తప్పనిసరిగా నిర్వహించాల్సిన సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ సరైన విధంగా చేయకపోవడం లేదా పూర్తిగా పక్కన పెట్టడం చట్ట విరుద్ధమని రైతులు ఆరోపిస్తున్నారు.ఎస్ఐఏ ద్వారా గ్రామ ప్రజల జీవనో పాధిపై,పర్యావరణంపై,సామాజిక పరిస్థితులపై ప్రభావం అంచనా వేయాల్సి ఉండగా,ప్రభుత్వం ఆ ప్రక్రియను నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శిస్తున్నారు.ఈ దీక్షలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య,నాయకులు సత్యయ్య పాల్గొని దీక్షలను సందర్శించి ఐక్యత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,రైతుల అనుమతి లేకుండా,సరైన పరిహారం లేకుండా,ఎస్ఐఏ లేకుండా భూములు సేకరించడం అన్యాయం మరియు చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.కాళపూర్,రాపోల్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు సిపిఎం వారి పోరాటానికి అండగా నిలుస్తుందని,ప్రభుత్వం వెంటనే భూ సేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు జంగయ్య మాజీ ఉప సర్పంచ్ జంగయ్య గ్రామరైతంగం పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి.. ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు

- డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహణ.
- విద్యార్థులు, యువతకు మార్గనిర్దేశం చేసిన అధికారులు.
- డ్రగ్స్ సమాజానికి ముప్పు.. సీఐ శ్రీనివాసరావు హెచ్చరిక.
- చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచన.
- "డ్రగ్స్‌కు నో" ప్రతిజ్ఞ చేసిన యువత.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి, మార్చి 24:** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు, బీరోలు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కూచిపూడి జగదీష్, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎంఈఓ శ్రీనివాసరావు, ఏఓ సీతారామ్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై సాయిబాబా, ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు, మండల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృపా ఉష శ్రీ, సుబ్లేడు వైద్యశాల డాక్టర్ వసుంధరతో పాటు హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, సర్పంచ్‌లు, ఆశా కార్యకర్తలు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ..సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ అనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు. తహసీల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ..మండలాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు.



ఎంపీడీఓ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ.. డ్రగ్స్ అనే సామాజిక ముప్పు నుండి యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం విద్యపై దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే దుష్ప్రభావాలను వివరించారు. ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..కొంతమంది యువకులు చెడు స్నేహాల కారణంగా మత్తు పదార్థాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు నాశనం అవుతాయని, కేసుల్లో ఇరుక్కుని జీవితాన్ని పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో యువతతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుబ్లేడు గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి, బీరోలు గ్రామ సర్పంచ్ దేవ భిక్షం, తిరుమలాయపాలెం సర్పంచ్ దారావత్ సుజాతతో పాటు







గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నిర్వాహకులు ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్ ఎదుట టిపిటిఎఫ్ నిరసన

- విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి.
- టి పి టి ఎఫ్.

**సిద్దిపేట్,మార్చి 24, ప్రజావాణి:** ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తుందని ,2023 జూలై నుండి రావాల్సిన పిఆర్సిని ప్రకటించడంలో సాచివేత ధోరణి అవలంబిస్తుందని, రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా కు మానసిక ఆందోళనకు గురిచేస్తుందన్నారు,వెంటనే బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. రాష్ట్ర కార్యదర్శి రాజయ్య,జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు కనకయ్య, రాష్ట్ర అకాడమిక్ సెల్ కన్వీనర్ ప్రకాష్, మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో విడుదల





చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి,2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు,డిఏలు విడుదల చేయాలని, విద్యా రంగంలో కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ విధానాన్ని రద్దుచేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని, కేజీబీవీ మోడల్ స్కూల్,



గిరిజన ఆశ్రమ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మెమోరాండం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ,మల్లేశం, అజీజ్, పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి , రామ్ రెడ్డి,సత్య కృష్ణ, రాములు మహిళా కార్యదర్శిలు మంజుల, వెంకటరమణ రాష్ట్ర కౌన్సిలర్లు రామస్వామి, రాజులు,జానకిరాములు,తిరుపతి జిల్లాలోని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,అనిల్ కుమార్, రామచంద్రం, రవీందర్ రెడ్డి, రామ్ కిషన్, దశరథం, శ్రీనివాస్, హరికృష్ణ,ఎల్లం, రాజు, సురేందర్ రెడ్డి,సురేందర్, రాములు, బాలరాజు, సుధాకర్ రెడ్డి, వెంకటేశం, గోపాల్ రెడ్డి,నాగరాజు, విద్యాసాగర్ అకారం సత్తయ్య, పోచం,పర్వతం నరసయ్య,పిల్లి రాములు, విద్యాధర్ రెడ్డి, రాజనర్సింహులు, వెంకట్, కటకం రాజయ్య, కనకయ్య సీనియర్ నాయకులు ఎల్లయ్య, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# అశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

- పట్టించుకునే వారే లేరా...?
- సామాజిక సేవకులు కర్నె బాబురావు
- తహసీల్దార్, ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ పిర్యాదు..

**అశ్వాపురం/మన ప్రజావాణి (మార్చి 24):** అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసిన అధికారులు పట్టించుకోక పోవడంపై అనేక అనుమానాలు ఉన్నాయని, సామాజిక సేవకులు కర్నె బాబురావు అన్నారు. మంగళవారం పలు గ్రామాల పరిధిలో కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కొనసాగుతున్నా బట్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, తహసీల్దార్ మణిధర్, ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ మసూద్, మండల పంచాయతీ అధికారి, విద్యుత్ శాఖ ఏఈకీ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ తుమ్మలచెరువు సమీప గ్రామాలలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున ఇటుకబట్టీలు నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగ కొనసాగుతున్నాయన్నారు . ఇటుకబట్టీల ఏర్పాటుకు పలుశాఖల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోవడంలేదన్నారు. సంబంధిత అధికారులు కుమ్ముక్కవడంతో ఈ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని ఆరోపించారు. ఇటుక బట్టీలకు ఉపయోగించి కలప, మట్టి కోసం బట్టీల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని, బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటుంటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోగా, బట్టీల వద్దే అరకొర సౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు.



అంతే కాకుండా సమీప అడవుల నుండి వందల కొద్ది చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయన్నారు. పట్టించు కోవాల్సిన ఫారెస్ట్ అధికారులు కనీసం బట్టీల వైపు చూడటం లేదన్నారు. కొన్ని బట్టీలు ప్రభుత్వ, అటవీ భూముల్లో కూడా నిర్వహిస్తున్నారని, అసైన్మెంట్ పట్టాల పేరుతో రైతుబంధును కూడా దిగమింగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బోరు ఉండి వ్యవసాయం చేసుకునే రైతులకు మాత్రమే ప్రభుత్వం ఉచిత కరెంట్ ను 24 గంటల పాటు అందిస్తోందని, ఇటుక బట్టీలకు కావాల్సిన బోరు నీటికి ఉచిత కరెంట్ మీటర్ ఉండడంతో వేలాది యూనిట్లు కరెంట్ వాడుతూ ప్రభుత్వంకు గండి కొడుతున్నారన్నారు. పేదల ఇళ్లలో ఒక్క రోజు బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేసే విద్యుత్ అధికారులు ఇటుక బట్టీలలో నిత్యం ప్రతి రోజు కరెంట్‌ను వేలాది యూనిట్లను వాడుతున్నా, కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కరెంట్ లోకల్ లైన్‌మెన్లకు నెల మామూళ్లు ఉండడంతోనే వాటి జోలికి వెళ్లడం లేదని సర్వత్రా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, రాజకీయ ఒత్తిళ్లు, మామూళ్లు, ఇతరత్రా వ్యవహా రాలతో క్షేత్ర స్థాయిలో ఎలా ఉంటున్నా తమకేమి సంబంధం లేదనే తరహాలో వ్యవహరించడం తగదన్నారు. అటవీశాఖ అధికారు లు గతంలో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నా ఇప్పటివరకు చర్యలు లేకపోవడం ఏమిటని, ఏజెన్సీలో వాల్టా చట్టానికి కొందరు తూట్లు పొడుస్తున్నా, రెవెన్యూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని, పచ్చని చెట్లపై గొడ్డలి వేటుపడుతున్నా, ఫారెస్ట్ అధికారులకు ఏమి కనిపించడం లేదన్నారు. కొందరు మండల అధికారులు నిబంధ నలు తుంగలో తొక్కుతూ ఇటుక వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని బాబురావు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డ్, జిల్లా కలెక్టర్, తాహాసిల్దార్, ఇతర అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన ఇటుక బట్టీలపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుని, సదరు కార్మికులకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై అసెంబ్లీలో తీర్మానం చేయాలి.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు అంగన్వాడీలు సి ఐ టి యూ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజ రాణి మరియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేసి పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ పి ఈ పి చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు కుమారి స్వరూప సుగుణ శోభ సులోచన భాగ్య అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# విద్యార్థుల కు బాదంపాలు పంపిణీ

**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా మర్చి 24** అన్నమయ్య జిల్లా కురుపులకోట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టి. రామాంజినేయ రెడ్డి ఆధ్వర్యంలో



నిర్వహించిన కార్యక్రమంలో శ్రీజ మిల్క్ ప్రోడక్ట్ మరియు మదర్ డైరీ సంస్థలు కలిసి విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధి కోసం నెల రోజుల పాటు సరిపడే బాదంపాలను అందించేందుకు ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీజ మిల్క్ ప్రోడక్ట్ ప్రతినిధి అమరేంద్ర మాట్లాడుతూ పాలలోని పోషక విలువలు, ముఖ్యంగా బాదంపాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. బాదంపాలు శరీరానికి శక్తినిచ్చే ఆహారంగా, విద్యార్థుల మానసిక మరియు శారీరక అభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నెల రోజుల సరఫరాకు సరిపడే బాదంపాలను పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ సహకారం

- బూర్గంపహాడ్ గిరిజన పాఠశాలకు రూ. 3.5 లక్షల అభివృద్ధి వసతులు



**బూర్గంపాడు/మన ప్రజావాణి (మార్చి 24):** వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ హాజరయ్యారు. సుమారు రూ. 3,50,000 వ్యయంతో ఒక అదనపు తరగతి గది, ఒక వాష్‌రూమ్ నిర్మించి, విద్యార్థుల వినియోగానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ కుమార్, గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం సమాజ బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, ఉపాధ్యాయ బృందం, ఇతరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్,ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**బెజ్జంకి,మార్చి 24(ప్రజావాణి ):** బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పోలీసులు బి ఆర్ఎస్ వి నియోజకవర్గ నాయకులు పొట్లపల్లి శివకృష్ణ, టిఆర్ఎస్వి బెజ్జంకి మండల అధ్యక్షులు చాతవేణి యాదవ్ నీ ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కీ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు




చేయకుండా మోసం చేస్తుందని గుర్తు చేస్తూ, ఎన్నికల వాగ్దానాలలో భాగంగా విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పిన 15శాతం విద్య వ్యవస్థకు నిధులు,రెండు లక్షల ఉద్యోగాలు, విద్య భరోసా కార్డు, నిరుద్యోగ భృతి, స్కాలర్షిప్ ల విడుదల వంటి వీ ఎన్నికలలో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయాలని కోరుతూ, శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయించుకున్న విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం బిఆర్ఎస్వి పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# ఇంటింటికి శ్రీ సీతారాముల కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేత



**రాయికల్:మార్చి 25 (ప్రజావాణి) :** రాయికల్‌మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఈ నెల 27 శుక్రవారం రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని హిందూ సమ్మేళిత సమితి, హనుమాన్ దీక్ష స్వాములు కలిసి గ్రామంలోని ప్రతీ ఇంటింటికి వెళ్లి శ్రీసీతారాముల కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వేల భక్తులతో ఈ కార్యక్రమం గ్రామంలోని ఉత్తర వాడ రెడ్డిపంక్షన్ హాల్ యందు జరుపుతున్నట్లు తెలియజేశారు. మొదటగా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సామూహిక భజన,హనుమాన్ చాలీసా పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాల తదుపరి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాసునూరి మఠం జగదీశ్వర్,సమితి అధ్యక్షుడు బూస గంగ మల్లయ్య,కార్యక్రమ నిర్వహణకులు దొంగ జితేందర్, క్యాషియర్ బేతి రాజు,నాగిరెడ్డి సంతోష్, అనుమల్ల సత్యనారాయణ, దొంగ లింగారెడ్డి,పురాణం భవానీ, రాములు, రామన్న,సద్ది మహిపాల్,కాలగిరి మధుకర్,దేశవేని శ్రీనివాస్, శివనీతి గంగారెడ్డి, అమరేందర్,నేరల్ల విజయ్ గౌడ్,కోల కృష్ణారెడ్డి,బొమ్మన బాబు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం టు తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేయాలి.

● కొత్తగూడెం రైల్వే స్టేషన్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత



**కొత్తగూడెం/మన ప్రజావాణి (మార్చి 24):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలోని వ్యాపారస్థులు కొత్తగూడెం రైల్వేస్టేషన్ మేనేజర్ ని కలిసి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అనేక మంది నిత్యం కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తిరుపతికి, ప్రఖ్యాతి గాంచిన షిరిడి శ్రీ సాయి బాబా దర్శనార్థం అనేక మంది భక్తులు నిత్యం వేలాదిగా జిల్లా నలుమూలల నుండి తరలివెళు_న్నారు. అనుకూలమైన ప్రయాణ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. తిరుపతి, షిరిడి వెళ్ళాలి అంటే ఖమ్మం లేదా, విజయవాడ వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుంది. అదే కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేస్తే, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని, రైల్వే శాఖకు కూడా లాభాలు బాటలో ఉంటాయి అని, అభివృద్ధి చెందిన జిల్లా పారిశ్రామిక ప్రాంతం కేటిపిఎస్, నవభారత్, పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం ఇలా అనేక అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఈ జిల్లాకి కచ్చితంగా ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేయాలని, వ్యాపారస్థులు వారి యొక్క విన్నపం స్టేషన్ మేనేజర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమములో లక్ష్మ నారాయణ, దుర్గ ప్రసాద్, రాహుల్, లక్ష్మణ్, తిరుపతయ్య, పవన్, రాజేష్, శంకర్, కృష్ణ మూర్తి, చిన్న స్వామి, కాశి, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.ం

# TRAAI--2026 జాతీయ సదస్సు విజయవంతం





**ప్రజావాణి // గోదావరిఖని :**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో Open Educational Resources: Transforming Research and Academics in the AI Era (OER--TRAAI 2026)" అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ ఎస్. సుధర్శన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దేశం నలుమూలల నుంచి సుమారు 60 మంది ప్రతినిధులు పాల్గొని 48 పరిశోధన పత్రాలు సమర్పించారు. లైబ్రరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్/AI, ఎడ్యుకేషన్, సోషల్ సైన్సెస్ తదితర రంగాలకు చెందిన పత్రాలు టెక్నికల్ సెషన్లలో ప్రదర్శించబడ్డాయి.డా. మనోహర్, డా. టి.ఎస్. ప్రవీణ్ కుమార్, డా. రాధికా రాణి AI వినియోగం, అకాడమిక్ రైటింగ్, పరిశోధన పద్ధతులపై మార్గదర్శకత్వం ఇచ్చారు. సదస్సులో సమర్పించిన పత్రాలు JETIR జర్నల్‌లో ప్రచురించబడనున్నాయి. కార్యక్రమం విజయవంతం కావడంలో వైస్ ప్రిన్సిపాల్ సాంబ శివరావు, IQAC బృందం, అధ్యాపకులు సహకరించారు.

# రామగుండం అభివృద్ధికి సింగరేణి సహాయం అవసరం



**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం నగర అభివృద్ధికి సహకరించాలని సింగరేణి ఛైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ను మేయర్ మహంకాళి స్వామి కోరారు. హైదరాబాద్ లో మంగళ వారం సింగరేణి సి అండ్ ఎండి కార్యాలయంలో ఆయనను మేయర్ స్వయంగా కలిసి పూల మొక్క బహుమతి గా అందజేశారు. రామగుండం నగర పరిధిలో సింగరేణి ప్రభావిత ప్రాంతం ఎక్కువగా ఉన్నందున కశీపనీ సామాజిక భాధ్యతగా నగర అభివృద్ధి లోభాగం పంచుకోవాలని కోరారు .రామగుండం నగరాన్ని స్వచ్ఛ నగరం గా రూపొందించడం లో కలిసి రావాలని కోరారు. సింగరేణి సి ఢ ఎం డి సానుకూలంగా స్పందించినట్లు మేయర్ తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 19 మందికి రూ.1,93,000- జరిమానా..

● డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరికీ కలిపి రూ.10,000- జరిమానా




**సిద్దిపేట,మార్చి 24, ప్రజావాణి:**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 19 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా 24-మార్చి-2026 రోజున సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 19 మంది వ్యక్తులకి రూ. 1,93,000- జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికీ కలిపి రూ. 10,000- జరిమాన విధించినారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ళ కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పలాస లో స్థానిక సంస్థలు ఎన్నికలు కోసము ముగ్గురు నేతలు కృషి చేస్తున్నారూ

■ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..

■ అలాగే స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తో పాటు సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరిలు కృషి చేస్తున్నారు.









**పలాస ప్రజావాణి ప్రతినిధి :**"పలాస"లో స్థానిక ఎన్నికలకు సమాయత్తమవుతున్న దేశము పార్టీ పలాస నియోజక వర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు జరుగుతున్నాయి.పలాస లో స్థానిక ఎన్నికలకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముందుస్తు జాగ్రత్తలు చేస్తున్నారు.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ,పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపు కోసం వరుస సమావేశాలు ..నిర్వహిస్తున్నారు .రాష్ట్రములో త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలు కు సంబంధించి శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ఇక్కడ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. ప్రధానంగా తొలిసారిగా మహిళా ఎమ్మెల్యే గా గౌతు శిరీష ను ఇక్కడ ప్రజలు అత్యదిక మెజార్టీ తో గెలిపించారు .అందుకే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పలాస సెగ్మెంట్ లో ముందుస్తు సమావేశాలు ఏర్పాటు చేసి పలాసలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపు కోసం అందరు కృషి చేయాలని కోరారు.అంతే కాకుండా ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు జరు పరుపు తున్నారు.అలాగే తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి తనదైనా శైలిలో ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థాయిలో గెలుపు కోసం అందరు కలిసి కట్టుగా పనిచేయాలి ఆయన ముఖ్య నేతలకు విష నిర్దేశం చేస్తున్నారు. అలాగే ఆయా మండలాల తొ పాటు మున్సిపాలిటీ లో కూడా ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పలాస లోనీ దేశము పార్టీ కార్యాలయంలో పలాస,వజ్రపుకొత్తూరు , మందస అలాగే పలాస మున్సిపాలిటీ లో కూడా ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు పార్టీ గెలుపే లక్ష్యంగా సమా వేశాలు జరుగుతున్నాయి. పలాస మున్సిపాలిటీ లో నీ 31 వార్డులు ,అలాగే మందస, వజ్రపు కొత్తూరు మండలాలకు చెందిన దేశము ముఖ్య నేతలు తో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు ద్వారా గెలుపు కోసం కృషి చేస్తున్నారు.. ఇంకా గ్రామాల్లో సమావేశాల ఏర్పాటు చేసి కార్య కర్తలు అభిప్రాయాలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి

● డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి మన ప్రజావాణి :**డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే నిర్మూలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరీస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునకోల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని, డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు.

డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు. డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు. పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని, ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూయువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు.డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మేయర్ సూచించారు. యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని, డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విద్యా శాఖ సీఎంఓ ప్రవీణ్ కుమార్,అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల ఏర్పాట్లలో వేగం పెంచాలి

● జిల్లా కలెక్టర్ అంకిత్







**భద్రాచలం/మన ప్రజావాణి (మార్చి 24):** భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామనవమి, 28న మహా పట్టాభిషేకం ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఉత్సవాలకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లలో వేగం పెంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి లోపాలు లేకుండా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన భూమి పూజ, శిలాఫలకం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులలో ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, వేదికలు, భక్తులకు కూర్చునే సదుపాయాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, వైద్య సదుపాయాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఉత్సవాల సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని, ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈవో, వివిధ శాఖల అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఏప్రిల్ 15 నుండి పొగిళ్ల భూముల సర్వేకు ప్రత్యేక బృందాల ఏర్పాటు కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) మార్చి 24 :**10 సంవత్సరాల తర్వాత మారుమూల గిరిజన ప్రాంతమైన పొగిళ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లి భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు.నల్గొండ జిల్లా, చందంపేట మండలం,పొగిళ్ల ,కంబాలపల్లిల లో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి పొగిళ్ల,కంబాలపల్లి గ్రామాలను సందర్శించారు.ముందుగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లు , గ్రామ సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని ,పాఠశాలలో సౌకర్యాలు ,మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను పరిశీలించడమే కాకుండా, తనిఖీ చేశారు. అసంపూర్తి గా ఉన్న పాఠశాల తరగతిగదితోపాటు, తాగునీరు,కిచెన్ ఇతర పనులన్నింటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో తీర్మానం చేయించి అంచనాలు పంపించి పనులు చేపట్టి పూర్తి చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఎలా చదువుతున్నారని? విద్యార్థులను ప్రశ్నించడమే కాకుండా, యూనిఫామ్ వేసుకోవాలని చెప్పి విద్యార్థులతో తెలుగు శతకాలు ,పద్యాలు చదివించారు. విద్యార్థులు మధ్యలో బడిమాని వేయకుండా చూడాలని, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న భూ సమస్యల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వేనెంబర్ 2 లో సుమారు 1056 ఎకరాలు ఉందని, గతంలో డిఫామ్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సందర్భంగా కొంతమంది రైతుల భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులకు ఎక్కువ భూమి రికార్డు కావడం, కొంతమందికి రికార్డు కాకపోవడం జరిగాయని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, కంబాలపల్లి లో ఇదే విషయమై మోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వే తో పాటు, మోక సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని, ప్రస్తుతం ఉన్న పట్టాలు, రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మోకాపై ఉన్న రైతుల జాబితాను గ్రామం పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిష్కరించి, పూర్తి విచారణ నిర్వహించి భూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేయించాలని ,సబ్ స్టేషన్ మంజూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని, గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా, వివాదాల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యను



పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకుగాను ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, సెరికల్చర్ ,టెంట్ హౌస్, కిరాణా తదితర చిన్న చిన్న వ్యాపారులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వము బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేస్తుందని, అంతేకాక శిక్షణ ఇస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తక్షణమే గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. పిల్లలతో అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ తో విద్యార్థులకు బోధించే కథలు, ఆట,పాటలు, అన్నింటిని అడగడమే కాకుండా పిల్లల కు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నందున తక్షణమే ఫ్యాను, లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఆ తర్వాత పల్లె దవ ఖానాను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం నర్సు వైద్య సేవలు అందిస్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటావత్ జయేందర్ ను, కార్యదర్శి రవిని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, కంబాలపల్లి సర్పంచ్ గోవిందు నివసిస్తున్న రేకుల వలయం తండాను సందర్శించి అక్కడ పాఠశాలలో ఉపాధ్యాయుడు రావడం లేదని తెలుసుకొని తక్షణమే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం కంబాలపల్లి రైతు వేదికలో రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని కోరగా సర్వేనెంబర్ 50, 37, ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, గడచిన పది సంవత్సరాల నుండి తమ భూములకు పట్టాలు లేవని,కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గువ్వలకుంట లో టీచర్ను నియమించాలని, తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి





చేశారు.ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసేందుకు కంబాలపల్లి లో సర్వే నంబర్ 50లో మోకా సర్వే పూర్తి చేయడం జరిగిందని ,మంగళవారం నుండి 37 సర్వేనెంబర్లో ప్రారంభిస్తున్నామని, ఇందుకు రైతులు పూర్తిగా సహకరించాలని, అనంతరం ఒకటి నుండి 49 సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను సైతం పరిష్కరిస్తామని, ఉన్నభూమి కన్నా ఎక్కువ రికార్డు అయినందున సమస్యలు వచ్చాయని, సర్వే పూర్తయిన తర్వాత మోకాపై ఉన్న వారి వివరాలన్ని ఆధారం చేసుకుని భూభారతి ద్వారా పట్టాలిస్తామని తెలిపారు. ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలను తీర్చేందుకు ఇందిర జల ప్రభ కింద బోర్లు, సోలార్ విద్యుత్ వంటివి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఫారెస్ట్, రెవెన్యూ భూములకు సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించాలని తహసిల్దార్ శ్రీధర్ బాబును ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, తాగునీరు కిచెన్ షెడ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీటింగ్ లో తీర్మానం చేసి అంచనాలు రూపొందించి పంపించాలని ,నిధులు విడుదల చేస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులు డిపిఓ శంకర్ నాయక్ ,డి ఈ ఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్ ,ట్రాన్స్కో, మైనింగ్ తదితర శాఖ అధికారులు ,చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులతో పాటు ,పొగిళ్ల, కంబాలపల్లి సర్పంచులు తదితరులు ఉన్నారు.

# బుధవారం తై బజార్ వేలం ....

● ఆసక్తి ఉన్న ప్రజలు పాల్గొనాలి - సర్పంచ్ రావుల ప్రభాకర్ వినోద ...






**ప్రజావాణి మార్చి:24కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తాండ (మాచారెడ్డి ఎక్స్ రోడ్) లోని బుధవారం నాడు తై బజార్ వేలం వెయ్యనున్నట్లు సర్పంచ్ రావుల ప్రభాకర్ వినోద ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు పత్రికా ముఖంగా రావుల ప్రభాకర్ వినోద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలపరిమితితో తై బజార్ వేలం పాట ఉంటుందని తెలిపారు. తైబజార్ వేలంపాటలో ఆసక్తి గలవారు ఎవరైనా సరే పాల్గొనవచ్చని, అది బహిరంగ వేలం పాట ఉంటుందని అన్నారు. ఆసక్తిగల వారు గ్రామపంచాయతీ కార్యాలయానికి ఉదయం 10:30 గంటలకు హాజరై తైబజార్ వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థికి పాముకాటు భయాందోళనలో తోటి విద్యార్థులు





**ప్రజావాణి మార్చి:24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి పరిధిలోని సరంపల్లిలో.తాజాగా మంగళవారం గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. ఈ ఘటన కామారెడ్డి .పరిధిలోని సరంపల్లి గ్రామం వద్ద ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. గాంధారి మండలం .జెమిని తండాకు చెందిన బానోత్ చరణ్ ట్రైబల్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు.స్టడీ అవర్స్ సమయంలో..ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు . కొనసాగుతుండగా విద్యార్థులకు స్టడీ అవర్స్ జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం టీ బ్రేక్ ఇవ్వగా బయటకు వచ్చిన చరణ్?ను పాఠశాల గ్రౌండ్?లో పాము కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జీజీహెచ్?కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టుగా తెలుస్తోంది. పరీక్షలు జరుగుతున్న వేళ విద్యార్థి పాముకాటుకు గురికావడంతో విద్యార్థుల్లో భయం నెలకొంది.”

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ ఎంతోమంది మరణాలకు కారణమైన ఎస్ ఎస్ బి ఇటుకబట్టిపై చర్యలు తీసుకోవాలని బో హిని పేట ప్రజలు కలెక్టర్ ఫిర్యాదు



**బోయిన్ పేట. మన ప్రజావాణి. మంథని..** పెద్దపల్లి ప్రధాన రహదారిపై గంగాపురి.. బోయిన్ పేట ముఖ్య రహదారి మధ్యలో ఉన్న ఇటుక బట్టి యజమాని కనీసం నిబంధనలు పాటించడం లేదు దీని వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటుక బట్టికి కావలసిన బొగ్గును అనుమతి లేకుండా అక్రమంగా తీసుకువచ్చి ఇటుక పార్టీలో వాడుకుంటున్నారు ప్రధాన రహదారికి ఆనుకొని ఇటుక బట్టి ఉండడంతో దాని కాలుష్యం ఏర్పడి వాటి నుంచి వచ్చే బూడిద రేణువులు కళ్ళలో పడి ఇప్పటికే చాలా ప్రమాదాలు జరగడం కాకుండా మరణాలు కూడా జరిగాయి ఇటుక బట్టి సమీపంలో ఉన్న విద్యుత్ వై ర్ల కారణంగా ఇటుక బట్టీలకు వచ్చే లారీలకు విద్యుత్ ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి కాబట్టి వీటన్నింటిని పరి గ న లోకి తీసుకొని రద్దుచేసి తొలగించవలసిందిగా గౌరవ కలెక్టర్గారిని బోయిని పేట ప్రజలు వేడుకుంటున్నారు

# పెద్ద శేష వాహనం పైన ఊరేగిన రామచంద్ర మూర్తి...

● గోవింద నామస్మరణలతో మారి మోగిన స్వర్ణగిరి క్షేత్రం

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 24:** భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిత మవుతున్న దివ్య మహోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు ఐదవ రోజు సాయంత్రం శ్రీ రాముల వారు పెద్దశేష వాహనంపై అత్యంత వైభవంగా మాడ వీధులలో ఊరేగి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఆది శేషుని మహిమను ప్రతి బింబించే ఈ వాహన సేవలో శ్రీ రామచంద్ర మూర్తి దివ్య అలంకారాలతో విరాజిల్లుతూ , భక్తులను కటాక్షిస్తూ క్షేత్ర వీధులలో విహరించారు. వేదఘోషలు , మంగళ వాద్యాల నాదాలు,గోవింద నామస్మరణల మధ్య ఈ దివ్య విహారం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మహోన్నతంగా మార్చింది.



అనేక ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు మాడ వీధులను నింపుకొని,అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించు కుంటూ హారతులు సమర్పించి తమ భక్తిని వ్యక్తపరిచారు. పెద్దశేష వాహనంపై స్వామివారి దర్శనం భక్తుల హృదయాలలో



అపారమైన ఆనందాన్ని నింపింది. శ్రీవారి కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై ప్రసరించి , సర్వలోక మంగళం చేకూరాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు హృదయపూర్వకంగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

# రాయికల్ మండల క్లబ్ లో సభ్యత్వం తీసుకోవాలి

● మండల క్లబ్ కార్యదర్శి వాసరి రవి



**రాయికల్: మార్చి 25(ప్రజావాణి):**రాయికల్ మండల వ్యాప్తంగా ఉత్సాహ వంతులైన యువకులు, విద్యావంతులు నాయకులు మండల క్లబ్ కళ్యాణ మండపం లో సభ్యత్వం తీసుకోవాలని మండల క్లబ్ కార్యదర్శి వాసరి రవి కోరారు. నూతన పాలక వర్గ సమావేశం క్లబ్ ఆవరణలో జరిగింది.క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు,క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి క్లబ్ లో చేరడానికి ఉత్సాహ వంతులైన వారు సభ్యత్వం తీసుకోవాలని కోరారు.ఇట్టి సభ్యత్వం ఏప్రిల్ 30లోగ చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి చెరుకు మహేశ్వర్ శర్మ, కోశాధికారి చౌడారం లక్ష్మీనారాయణ, సాంస్కృతిక కార్యదర్శి కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సింగని రమేష్,బొంగోని భూమా గౌడ్, బాపురపు నర్సయ్య,నీరటి శ్రీనివాస్,కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభలో పలు అభివృద్ధి అంశాలపై గలమెత్తిన ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి

● వనపర్తికి పలు రహదారి అభివృద్ధిల కొరకై 400 కోట్లు కు టెండర్

● ముఖ్యమంత్రికి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకెళ్లడమే ఆయన లక్ష్యం పలు అభివృద్ధి అంశాలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పమే పరమావధిగా భావించి ప్రతిక్షణం అభివృద్ధి ఆలోచనలతోనే ముందుకు సాగుతున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారు వనపర్తి నియోజకవర్గంలో హం ప్రాజెక్టు ద్వారా పలు రహదారుల అభివృద్ధి కోసం రూ. 400 కోట్లతో టెండర్లు పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఇందులో భాగంగా వనపర్తి గోపాల్పేట్ బిజినపల్లి వనపర్తి ఖిల్లా ఘణపురం మొల్గర వనపర్తి కొత్తకోట నాలుగు లైన్ల రహదారి వనపర్తి పట్టణ శివారు, రోడ్డు వైన్డింగ్ కు సంబంధించిన డ్రైనేజీల నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేయాలని కోరారు అలాగే పెబ్బేరు మున్సిపాలిటీ



కోసం మరో 5 కోట్లు మంజూరు చేసేందుకు ప్రపోజల్సు



ఇచ్చినట్లు ఎమ్మెల్యే శాసనసభ్యులు తీసుకొచ్చారు వనపర్తి నుంచి పెబ్బేరు మున్సిపాలిటీకి ఉన్న 20 కిలోమీటర్ల పొడవున్న రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని ఆ రహదారి కర్నూలుకు లింక్ అయి ఉండటం వల్ల హెవీ ట్రాఫిక్ ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత మంత్రులకు సమర్పించినట్లు ఆయన చెప్పారు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ ఎన్ బీ సంబంధించి ఎస్ సి కార్యాలయం నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన నివేదికలను మంత్రిగారికి అందించినట్లు అందుకు సంబంధించింది మంజూరి చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరారు

# మార్చి 28 తేదీన జాతీయ లోక్ అదాలత్..

● సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ ● ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్



**సిద్దిపేట్ మార్చి 28** తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్నది. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించిరాజిపడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేయడమైనది.

# జనరల్ న్యూస్



## పనుల నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదు

● ఖాదర్ పేటలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన.



**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజావాణి)** :చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఖాదర్ పేట గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపీడీవో, ఏపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గస్తీలో అప్రమత్తతో దొంగల అరెస్ట్

**ప్రజావాణి మార్చి :24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** :క్రైమ్ బీట్ సిబ్బందికి ఎస్పీ ప్రశంసలు, నగదు పురస్కారం అందజేత నవతెలంగాణ–కామారెడ్డి: కామారెడ్డి పట్టణంలో రాత్రి గస్తీ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న క్రైమ్ బీట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ప్రశంసించారు. వారి విధినిబద్ధతను కొనియాడుతూ నగదు పురస్కారం అందజేశారు. సోమవారం రాత్రి సమయంలో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీలో క్రైమ్ బీట్ సిబ్బంది ఎం.ప్రశాంత్ రెడ్డి, హోంగార్డ్ టి.నర్సింలు గస్తీ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గమనించి వారిని వెంబడించి ఆపి విచారించారు.వారి వద్ద ఉన్న లేడీస్ బ్యాగ్‌పై అనుమానం వ్యక్తం చేసి ప్రశ్నించగా, సరైన సమాధానం చెప్పలేకపోవడంతో వారిని అదుపులోకి



తీసుకుని బ్యాగును తనిఖీ చేశారు. అందులో మొబైల్ ఫోన్ లభించింది. అదే సమయంలో ఆ ఫోన్‌కు కాల్ రావడంతో సిబ్బంది స్పందించి మాట్లాడగా, అవతలి వైపు ఉన్న మహిళ తన బ్యాగ్‌ను దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపింది.బాధితురాలి వివరాలు సేకరించిన పోలీసులు, కామారెడ్డి బస్టాండ్ వద్ద ఈ ఘటన జరిగినట్లు గుర్తించి వెంటనే నిందితులను పట్టుకుని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా వ్యవహరించి, సమయస్ఫూర్తితో దొంగలను పట్టుకుని బాధితురాలికి న్యాయం చేసిన ఎం. ప్రశాంత్ రెడ్డి, హోంగార్డ్ నర్సింలును జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి గస్తీని మరింత కఠినతరం చేయాలని, ప్రజల ఆస్తి రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఇలాంటి అంకితభావం ఇతర సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, డీఎస్పీలు ఎస్. శ్రీనివాస్ రావు, బి. విఠల్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కోదండ రామాలయంలో కళ్యాణ వేడుకలకు ఏర్పాట్లు ప్రారంభం..

● ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, ఆలయ ధర్మకర్తలు..



**కోదాడ, మార్చి 24/ ప్రజావాణి** :కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయ కళ్యాణ మండపం ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకల సందడి మొదలైంది. వచ్చే శుక్రవారం మార్చి 27 ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్ లు మంగళవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మండప ప్రాంగణంలో జీవనోపాధి కొరకు చిరు వ్యాపారాలు నడుపుకుంటున్న వారు కూడా స్వామి వారి కళ్యాణ మహోత్సవనికి సహకరించి భాగస్వామ్యులం అవుతామని ఉత్సాహంగా ముందుకు వచ్చారు.

## అక్రమ తవ్వకాలుతో పర్యావరణాన్ని నాశనము చేస్తే చర్యలు తప్పవు

- కంకర్ మట్టి తవ్వకాలు అనుమతులు లేకుండా చేస్తున్న వారిపై కఠిన చర్యలు ..
- అక్రమ తవ్వకాలు చేసేవారైపై చట్టపరమైన చర్యలు ఉంటాయి.
- పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి** :పలాస నియోజవర్గం పలాస లో అక్రమ మైనింగ్‌పై ఎమ్మెల్యే గౌతు శిరీష ఉక్కుపాదం పలాస నియోజకవర్గంలో కొంతకాలంగా మితిమీరిన అక్రమ గ్రావెల్, మట్టి తవ్వకాలపై ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ వనరులను కొల్లగొడుతున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతూ, ఈ దందాను పూర్తిగా అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కఠినమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా



అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ఎమ్మెల్యే జారీ చేసిన కీలక ఆదేశాలు:పగటిపూట తవ్వకాలు: అనుమతులు లేకుండా పగటిపూట అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపే వాహనాలను పట్టుకుని, తక్షణమే వాటిని మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలి.రాత్రిపూట తవ్వకాలపై ఉక్కుపాదం: ఇకపై రాత్రి సమయాల్లో అనుమతులు లేకుండా ఎవరు తవ్వకాలు చేపట్టినా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేసి కేసు నమోదు చేయాలి. ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని గట్టిగా హెచ్చరించారు.చట్టపరమైన చర్యలు: పట్టుబడిన ప్రతి వాహనంపై మైన్స్ యాక్ట్ సెక్షన్ 80 కింద కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.జరిమానాలు భారీగా పెంపు: అక్రమార్కులకు భయం పుట్టేలా, జరిమానాల మొత్తాన్ని గణనీయంగా పెంచాలని ఆదేశించారు.సహజ వనరులు మనందరి ఉమ్మడి ఆస్తి. వాటిని కొల్లగొట్టే హక్కు ఎవరికీ లేదు. అక్రమ తవ్వకాలతో పర్యావరణాన్ని నాశనం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు," అని గౌతు శిరీష స్పష్టం చేశారు. అక్రమార్కుల ఆట కట్టించి, ఈ దందాకు శాశ్వతంగా ముగింపు పలకాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కఠిన వైఖరితో నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ మాఫియాకు కళ్లెం పడనుంది.

## బీఎస్పీ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ప్రభుకు ఘన సన్మానం



**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి)**:ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుండి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చేరి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ను నియమించడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో చాలుతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలుతెలియజేశారుసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యలు పరిష్కార దిశగా పనిచేయాలని కోరారుబీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ అగ్రకులాల పేదలను ఏకం చేస్తూ బహుజన రాజ్యాధికార కోసం అహర్నిశలు పనిచేసే హుజురాబాద్ గడ్డను రాష్ట్రంలోముందంజలోఉంచాలనిఅన్నారుప్రభు నాయకత్వంలో యువకులందరూ బిఎస్పి లో చేరి బహుజన వాదాన్ని మరింత బలంగా తయారు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు

● సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

**తెలంగాణ స్టేట్ బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 24)**: షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను కొనసాగించలేరని కోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన బెంచ్ ఈ మేరకు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను అనుసరించే వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.

క్రైస్తవంలోకి మారినందున ఎస్సీ, ఎస్టీ రక్షణ కావాలని పాస్టర్ పిటిషన్

ఈ కేసు చింతడ ఆనంద్ అనే పాస్టర్‌కు సంబంధించింది. తాను క్రైస్తవ మతంలోకి మారి, గత పదేళ్లుగా పాస్టర్‌గా సేవలు అందిస్తున్నప్పటికీ, తనపై జరిగిన దాడి విషయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే, ఆయన బహిరంగంగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలతో



నిరూపితమైంది. దీంతో ఆయనపై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

రాజ్యాంగ నిబంధనల వివరణ

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు ప్రకారం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలకు మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించరు. ఒక వ్యక్తి క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారినప్పుడు, సదరు మతాల్లో కుల వివక్ష లేదని భావిస్తారు కాబట్టి, వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ధర్మాసనం వివరించింది. కేవలం ఎస్సీ సర్టిఫికెట్ కలిగి ఉన్నంత మాత్రాన, ఆచరణలో వేరే మతాన్ని అనుసరిస్తుంటే ఆ హోదా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది.

అట్రాసిటీ చట్టం వర్తింపు.

ఈ తీర్పు వల్ల కలిగే ప్రధాన ప్రభావం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ఉంటుంది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారినట్లు నిర్ధారణ అయితే, ఆ వ్యక్తిపై జరిగే దాడులు లేదా అవమానాల విషయంలో అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడం సాధ్యపడదని కోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమపై ఉన్న ఎస్సీ చట్టం కేసులను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా కోర్టు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. మత మార్పిడి చేసుకున్న తర్వాత సదరు వ్యక్తి తిరిగి తన స్వమతంలోకి మారినట్లు ఆధారాలు ఉంటే తప్ప, ఎస్సీ హోదా పునరుద్ధరించకూడదని ధర్మాసనం పేర్కొంది.

ఈ తీర్పుతో సంచలన మార్పులు.

ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న దళితుల రిజర్వేషన్లు, ఇతర చట్టపరమైన రక్షణలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. న్యాయపరంగా ఇది ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. మత మార్పిడి చేసుకున్న ఎంతో మందిఇప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందుతున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవమునకు ఆహ్వానం

**ప్రజావాణి మార్చి :24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** : ఈరోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో ఈనెల 1వ న లింగంపేట్ గ్రామంలో పరివార దేవత, ధ్వజస్తంభం, స్వయంభు, దివ్య పదునెట్టెంబడి ప్రతిష్ట సహస్ర కలశ మహా కుంభాభిషేకం మహోత్సవమునకు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని, ఆహ్వానించిన, ఆలయ వ్యవస్థాపకులు,సంగన్న గారి రవి గౌడ్,మ్యాడం రవి,రమేష్,స్వామి,గిరిధర్ నాయుడు,విశాల్ గౌడ్, ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్ సలీం,రాజు,ఉన్నారు



## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ

● ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో

**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి)**:ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొనిజమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులతో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగినది. టి బి అంతం మన అందరి పంతం టి బి రహీత సమాజాన్ని నిర్మిద్దాం టి బికి -పరీక్షలు ఉచితం టి బి కి -మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు,ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టి బి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. ఎవరికైనా రెండు వారాలకి మించి



దగ్గు జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవటం రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించు కోవాలని విద్యార్థులకు సూచించారు.వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన కల్పించినారు. వడ దెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి టి బి ప్రతిజ్ఞ



ఛేహించినారుఈ కార్యక్రమములో డాక్టర్ వరుణ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు మని, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ,టిబి క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి,ఆశా కార్యకర్త సునీత,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతోన్మాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- యువత పోరాటాల ద్వారా అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి.
- కేంద్ర ప్రభుత్వం కులమత విద్వేషాలను రెచ్చగొడుతుంది.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు.



**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజావాణి)** :దేశంలో మోడీ ప్రభుత్వ మతోన్మాద ఫాసిజానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం కోనాపురంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ లౌకిక వ్యవస్థకు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. అమెరికా ఆంక్షలకు తలొగ్గి దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థి, యువత పోరాటాల ద్వారా అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు బుర్రి కుమారస్వామి,పైసా కుమార్, చెరుపెల్లి సాంబయ్య, చిరువూరు రమేష్, వంశీ, అక్షయ్, జగన్, అజయ్, రంజిత్, రవి హర్షవర్ధన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## 12వ వార్డులో భారీ పాము.



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గ్రామం 12వ వార్డులో పరిశుద్ధ పనులను గ్రామ ఉపసర్పంచ్ ఎలుక లక్ష్మి పరిశీలించగా పారిశుద్ధ పనులు జరుగుతున్న సమయంలో పెద్ద పాము చె త్తలో ఉన్నదానిని గమనించినఎం పి డబ్ల్యూ వర్కర్స్ జాగ్రత్తగా వ్యవహరించి పామును బయటకు తీసి చంపి వేశారు గ్రామ ఉపసర్పంచ్ వారికి పనులు చేస్తున్న సమయంలో జాగ్రత్తగా ఉండాలని విషపురుగుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు గ్రామ కార్యదర్శి గారితో మాట్లాడి ఎంపీడబ్ల్యూ వర్కర్స్ కి పనిచేస్తున్నప్పుడు సేఫ్టీ కొరకు గ్లౌజెస్ షూలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు

## కొత్తపల్లిఇల్లంతకుంట మూలలో రోడ్ సూచికకు అడ్డుగా ఫ్లెక్సీలు తొలగించాలని ప్రజల డిమాండ్



**జమ్మికుంట మార్చి 24 (ప్రజావాణి)**:జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిఇల్లంతకుంట మూల వద్ద ఉన్న ఆర్ అండ్ బి రోడ్ సూచిక బోర్డు కనిపించకుండా దానికి అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రహదారి సూచికలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి దారి తెలియక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఫ్లెక్సీలను తొలగించి, రోడ్ సూచిక బోర్డు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని కొత్తపల్లి ప్రజలు కోరుతున్నారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

## తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం
## క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం
## రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి




**హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రోసీల బహుకరణ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర పక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.÷ఖఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికి స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే పక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు. ÷-రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆ÷-లనైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు. వరాల్ ఛాంపియన్ గా అదిలాబాద్ గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి. విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిడే మహిళల టోర్నమెంట్‌కు దూరం

● వైదొలగుతున్నట్లు హంపి పోస్ట్




**విజయవాడ,మార్చి24:** భారత చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతిష్టాత్మకమైన ఫిడే మహిళల క్యాండిటేట్స్ టోర్నమెంట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. యుద్ధం కారణంగా భద్రతపై ఆందోళనగా ఉందని, బాంబుల మోతల మధ్య చెస్ పై శ్రద్ధ పెట్టడం సాధ్యం కాదని వాపోయింది. ఇదివరకే టోర్నీ వేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన హంపి చివరకు టోర్నీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'చాలా సమయం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాను. ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్ నుంచి । వైదొలుగుతున్నా. వ్యక్తిగత భద్రత, సురక్షితంగా ఉండడం కంటే ఏ ఈవెంట్ ముఖ్యమైనది కాదు. భరోసా నిర్వాహకులు కల్పించినప్పటికీ ప్రస్తుతం అక్కడి పరిస్థితుల్లో నేను సురక్షితంగా ఉంటానని అనిపించడం లేదు. ఈ నిర్ణయం బాధతో కూడినదే. కానీ, తప్పనిసరిగా తీసుకో వాల్సి వచ్చింది. నేను నా నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను' అని హంపి తన పోస్ట్లో వెల్లడించింది. దుబాయ్లో చిక్కుకొని ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బ్యాడ్మింటన్ స్టార్÷ువి సింధు దూరంగా ఉండగా.. కోనేరు హంపి సైతం మెగా ఈవెంట్ నుంచి వైదొలిగింది. మార్చి 28 నుంచి ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. హంపి వైదొలగడంతో ఆమె స్థానంలో ఉక్రెయిన్ అమ్మాయి అన్నా ముజిచుక్ క్యాండిడేట్స్ టోర్నీకి ఎంపికైంది. అయితే.. టోర్నీలో ఆడనందుకు హంపి పై భారీ జరిమానా పడింది. నిబంధనల ప్రకారం టోర్నీని బాయ్కట్ చేసినందుకు ఆమె భారత కరెన్సీలో రూ. 1.50కోట్లు జరిమానా పడే ఛాన్స్ ఉంది.



# దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా మహిళా జట్టు ప్రకటన

త్వరలో దక్షిణాఫ్రికాలో భారత మహిళల జట్టు పర్యటించనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో భారత మహిళలు 5 మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడనున్నారు. ఏప్రిల్ 17న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్లో పాల్గొనే భారత మహిళా జట్టును బీసీసీఐ ప్రకటించింది.ఇక 15 మంది సభ్యులు గల బృందానికి హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వం వహించనుంది. వైస్ కెప్టెన్గా స్మృతి మంధాన వ్యహరించనుంది. ఆల్‌రౌండర్ అనుష్క శర్మకు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. అలాగే కాష్వీ గౌతమ్ టీ20 అరంగ్రేటానికి సిద్ధమైంది. ఇటీవల ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపికైన వైష్ణవి శర్మ, స్నేహ్ రాణా, జి.కమలినీ, అమన్‌జోత్ కౌర్‌లకు దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు చోటు దక్కలేదు. **దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌కు టీమిండియా ఉమెన్స్ టీమ్ ఇదే..** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ , రిచా ఘోష్, అరుంధతి రెడ్డి , రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్, కష్వీ గౌతమ్, భారతీ ఫుల్మాలి, ఉమా ఛెత్రి, అనుష్క శర్మ.

# తిలక్ వర్మ ముంబై ఇండియన్స్ పెద్ద దిక్కు

● టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ నెగ్గిన తొలి జట్టు ముంబై ఇండియన్స్ ). తొలి ఐదేళ్లలో ఒక్క టైటిల్ కూడా నెగ్గని ముంబై.. 2013లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత 2015, 2017, 2019, 2020లలో మరో నాలుగు టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు టైటిల్స్ కూడా రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే రావడం విశేషం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ సమీపిస్తున్న తరుణంలో జట్ల బలాబలాలు, ఆటగాళ్ల ప్రదర్శనపై విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ముంబై ఇండియన్స్ జట్టు గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముంబై జట్టులో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి దిగ్గజ బ్యాటర్లు ఉన్నప్పటికీ, రాబోయే సీజన్‌లో ఆ జట్టుకు అత్యుత్తమ బ్యాటర్‌గా మరో ప్లేయర్‌ను ఎంపిక చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఐపీఎల్ 2026 అంచనాల గురించి మాట్లాడుతూ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముంబై ఇండియన్స్ జట్టులో ఎంతోమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని, కానీ తిలక్ వర్మ ఒక 'కంప్లీట్ ప్యాకేజీ' అని ఆయన కొనియాడారు. "చాలామంది రోహిత్ శర్మ విధ్వంసం గురించి లేదా సూర్యకుమార్ యాదవ్ 360 డిగ్రీల ఆట గురించి మాట్లాడుకుంటారు. కానీ నా దృష్టిలో ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక పరుగులు చేసే ఆటగాడిగా, అత్యంత ప్రభావ వంతమైన బ్యాటర్‌గా తిలక్ వర్మ నిలుస్తాడు" అని అశ్విన్ పేర్కొన్నారు. తిలక్ వర్మ గత కొన్ని సీజన్ల నుండి ముంబై ఇండియన్స్ జట్టులో కీలక సభ్యుడిగా ఎదిగారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ జట్టును ఆదుకోవడంలో తిలక్ చూపించే పరిణతి అద్భుతమని అశ్విన్ విశ్లేషించారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టులో మిడిల్ ఆర్డర్‌కు తిలక్ వర్మ వెన్నెముకగా మారాడని, అతడి బ్యాటింగ్ శైలి జట్టుకు అవసరమైన సమతుల్యతను ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఆటగాళ్లు అనడంలో సందేహం లేదని, అయితే తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను నిర్మించే తీరు, అవసరమైనప్పుడు గేర్ మార్చి భారీ షాట్లు ఆడే సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయని అశ్విన్ వివరించారు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కో వడంలో తిలక్ వర్మకు ఉన్న పట్టు, మైదానం నలుమూలలా బంతిని తరలించే టెక్నిక్ అతడికి అదనపు బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. 2022లో ముంబై ఇండియన్స్ జట్టులోకి ప్రవేశించినప్పటి నుండి తిలక్ వర్మ వెనక్కి తిరిగి చూడలేదు.



# ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026కి ముందు కీలక నిర్ణయం తీసుకుంది. గాయంతో ఈ సీజన్ ప్రారంభానికి ముందే తప్పుకున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో మరో పేసర్‌ను తీసుకుంది. ఎడ్వర్డ్స్ స్థానంలో ఇంగ్లాండ్ సీనియర్ బౌలర్ డేవిడ్ పేన్‌ను తీసుకుంది. ఈ విషయాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 35 ఏళ్ల డేవిడ్‌ను సన్‌రైజర్స్ 1.5 కోట్లకు దక్కించుకుంది. ఇంగ్లాండ్ తరుపున డేవిడ్ కేవలం ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. అయితే.. టీ20 ఫార్మాట్‌లో డేవిడ్‌కి అపారమైన అనుభవం ఉంది. 233 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 8.03 ఎకానమీతో 304 వికెట్లు పడగొట్టాడు. ఇటీవల బిగ్ బాష్ లీగ్‌లోనూ డేవిడ్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఆరు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టి తన జట్టు పెర్త్ స్కార్చర్స్ టైటిల్ అందుకోవడంలో డేవిడ్ కీలక పాత్ర పోషించాడు. ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సైతం అందుకున్నాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. ఇక ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. కాగా.. ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఆటగాళ్లకు రికీ పాంటింగ్ దిశానిర్దేశం



ఐపీఎల్ 2026 వేట మొదలైంది. గత సీజన్‌లో తృటిలో చేజారిన టైటిల్‌ను ఈసారి ఎలాగైనా ముద్దాడాలని పంజాబ్ కింగ్స్కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే జట్టు కొత్త హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ రంగంలోకి దిగారు. చండీగఢ్ వేదికగా జరుగుతున్న ప్రాక్టీస్ క్యాంప్‌లో చేరిన పాంటింగ్, అడుగు పెట్టడమే ఆలస్యం ఆటగాళ్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నెట్స్‌లో కేవలం బంతులు విసరడం, బ్యాట్ ఊపడం మాత్రమే సరిపోదని, మానసికంగా, శారీరకగా యుద్ధానికి సిద్ధం కావాలని కుండబద్దలు కొట్టారు. మార్చి 31న న్యూ చండీగఢ్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో పంజాబ్ కింగ్స్ తన తొలి మ్యాచ్ ఆడబోతుంది. ఈ నేపథ్యంలో రికీ పాంటింగ్ ఆటగాళ్లకు దిశానిర్దేశం చేశారు. "కేవలం నెట్స్‌లో సమయం గడపడం వల్ల ఎలాంటి ప్రయోజనం అనేది ఉండదు. టెక్నికల్ గా, ఫిజికల్ గా, అంతకంటే ముఖ్యంగా మెంటల్ గా మ్యాచ్‌కి సిద్ధంగా ఉండాలి" అని ఆయన తేల్చి చెప్పారు. ట్రైనింగ్ సెషన్లు అంటే కేవలం అలవాటు కోసం చేసేవి కాదని, మనల్ని మనం ఒక విజేతగా మలచుకునే సమయం అని గుర్తు చేశారు. జట్టులో ఐక్యత ఉంటేనే అద్భుతాలు జరుగుతాయని గతేడాది ప్రదర్శనను ఉదాహరణగా చూపారు. క్రికెట్‌లో తప్పులు చేయడం సహజమని, కానీ పక్కా ప్రణాళికతో ఆడటం ముఖ్యమని పాంటింగ్ ప్లేయర్లకు హితబోధ చేశారు. ఎవరైనా క్యాచ్ వదిలేయవచ్చు లేదా బౌలర్ వైడ్ బాల్ వేయవచ్చు, అంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఒక ఆటగాడు తన గేమ్ ప్లాన్ మీద నమ్మకంతో ఉండి, సరైన ఆలోచనతో ఆడుతున్నప్పుడు పొరపాట్లు జరిగితే అది పెద్ద సమస్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. టోర్నమెంట్ ఫలితాల మీద ఒత్తిడి పెంచుకోకుండా, ప్రతి రోజూ అనుసరించే పద్ధతి మీద దృష్టి పెడితే సక్సెస్ ఆటోమేటిక్ గా వస్తుందని పాంటింగ్ భరోసా ఇచ్చారు. గత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్ వరకు దూసుకెళ్లింది. కానీ, నిర్ణయాత్మక పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) చేతిలో కేవలం 6 పరుగుల తేడాతో ఓడిపోయింది.




# రూ. 15 వేల కోట్లకు అమ్ముడైన రాజస్థాన్ రాయల్స్!

రాజస్థాన్ రాయల్స్ అమ్మకం ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం 1.63 బిలియన్ డాలర్లకు జట్టును కొనుగోలు చేసింది. ఈ క్రమంలో 1 బిలియన్ డాలర్లకు అమ్ముడైన తొలి ఐపీఎల్ జట్టుగా ఆర్ఆర్ నిలిచింది. కల్ సోమాని కన్సార్టియానికి వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త రాబ్ వాల్టన్, అలాగే ఎంఎఫ్ఎల్ జట్టు డెట్రాయిట్ లయన్స్‌లో మెజారిటీ వాటాలు కలిగిన హాంప్ కుటుంబం నుంచి ఆర్థిక మద్దతు లభించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన డీల్. ఈ డీల్‌తో రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా నిలవనుంది.ఐపీఎల్ 2026 ముగిసిన తరువాత కొత్త యాజమాన్యం బాధ్యతలను స్వీకరించనుంది. గతంలో సంజీవ్ గోయెంకాకు చెందిన ఆర్‌పిఎస్‌జి గ్రూప్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 940 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. టొరెంట్ గ్రూప్ గుజరాత్ టైటాన్స్‌లో 67 శాతం వాటాను 575 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త అయిన సోమాని ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్‌లో మైనారిటీ వాటాను కలిగి ఉన్నారు.

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ంఎ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు



## అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం.

దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.




## విశాఖలో నటి శ్రుతి హాసన్ సందడి..

విశాఖపట్నంలో నటి శ్రుతి హాసన్ సందడి చేశారు. ఓ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ఆమె ప్రారంభించారు. ఇక, తమ అభిమాన నటి షోరూం ప్రారంభోత్సవానికి రావడంతో ఆమెను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షోరూం ప్రారంభోత్సవం అనంతరం శ్రుతి హాసన్ అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రుతి హాసన్‌తో పాటు ఎమ్మెల్యేలు సి.హెచ్. వంశీ కృష్ణ, వి. రామకృష్ణ బాబు కూడా పాల్గొన్నారు.

## డెతడి గ్లింప్స్.. ఘనీ భాయ్ ఎనర్జీతో ఆకట్టుకున్న ఆశిష్!

దిల్ రాజు.. శిరీష్ కలిసి కొత్తగా డెతడి అనే సినిమా తీసుకొస్తున్నారు. ఈ సినిమాలో యంగ్ హీరో ఆశిష్ నటిస్తున్నారు. ఆయన ఇప్పటికే రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో గుర్తింపు పొందారు. ఈ సినిమాతో ఆదిత్య రావు గంగసాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కథ హైదరాబాద్ నేపథ్యంలో సాగుతుంది. నగర సంస్కృతి, జీవన శైలి, ఉత్సాహాన్ని ఈ సినిమా చూపించబోతోంది. ఈరోజు ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదలైంది. ఇది చూసిన ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి పెరిగింది. గ్లింప్స్‌లో ప్రధాన పాత్ర ఘనీ భాయ్ (ఘన్ను భాయ్)ను ఒక స్ట్రీట్ డ్రమ్ ఆర్టిస్ట్ గా పరిచయం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో జరిగే పండుగలు, వేడుకల్లో డ్రమ్స్ వాయిస్తూ అందరిని అలరిస్తూ ఉంటాము అని హీరో డైలాగులు చెబుతూ స్టైల్ గా నరుస్తూ కనిపించారు.ఘనీ భాయ్.. నా పేరు.. సుమారు ఏడు కిలోల బరువు ఉన్న డ్రమ్స్ మోసుకుంటూ గంటల పాటు ఆగకుండా ప్రదర్శన ఇస్తూ ఉన్న నా మొహం లో చిరునవ్వు చెరగదు," అంటూ.. హీరో డైలాగులు హైలైట్ గా నిలిచాయి . ఈ పాత్రలో ఆశిష్ చాలా బాగా నటించారు. అతని రఫ్ లుక్, గడ్డం, స్టైల్ పాత్రకు సరిగ్గా సరిపోయాయి. ఆయన బాడీ లాంగ్వేజ్, హైదరాబాద్ స్లాంగ్ మాట్లాడే విధానం సహజంగా అనిపించింది. ఇక చివరిలో బ్యాండ్ వాళ్ళం కదా అన్న గట్టిగా వాయిస్తాము అన్న డైలాగ్ కూడా హైలెట్గా నిలిచింది. ! దర్శకుడు ఆదిత్య రావు గంగసాని కొత్తవాడైనా కథను బాగా చూపించినట్టు ఈ చిన్న గ్లిమ్స్ చూస్తే అర్థమవుతుంది. విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా, ఎనర్జీతో కనిపిస్తున్నాయి. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరియు దిల్ రాజు ప్రొడక్షన్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు బలంగా రాశారు. జునైద్ కుమార్ సంగీతం డ్రమ్స్ బీట్‌తో మంచి ఉత్సాహాన్ని ఇవ్వబోతోంది. ఈ గ్లింప్స్ లాంచ్ కూడా గ్రాండ్‌గా జరిగింది. 500కి పైగా డ్రమర్స్ కలిసి లైవ్‌లో ప్రదర్శన ఇచ్చారు. ఆ ఈవెంట్ మొత్తం ఎనర్జీతో నిండిపోయింది. డెతడి ఒక కలర్‌ఫుల్, ఎనర్జీతో నిండిన సినిమా అవుతుందని అనిపిస్తోంది. త్వరలో "జాతర" ప్రారంభమవుతుందని మేకర్స్ చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.




## జాన్వీ.. టాలీవుడ్ లో ఇలా..

టాలీవుడ్ లో అతిలోక సుందరిగా చిరస్థాయిగా నిలిచిన శ్రీదేవి రేంజ్ కు ఆమె కుమార్తె, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ చేరుకుంటుందా? అనే చర్చ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకప్పుడు తెలుగు సహా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని తన అందం, అభినయంతో శాసించిన శ్రీదేవి వారసత్వాన్ని జాన్వీ కపూర్ కొనసాగించగలదా అనే ప్రశ్న అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. శ్రీదేవి 1970లో మా నాన్న నిర్దోషి చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, 1978లో వచ్చిన పదహారేళ్ల వయసుతో స్టార్ డమ్ అందుకున్నారు. అనంతరం ఆమె వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుస విజయాలతో టాప్ ప్లేస్ లో నిలిచారు. తెలుగులో దాదాపు 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె.. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజాల సరసన సందడి చేశారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ సహా పలువురు సీనియర్ స్టార్ హీరోలతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి, వేటగాడు, ప్రేమాభిషేకం, కార్తీక దీపం, క్షణం క్షణం వంటి చిత్రాలు ఆమెను టాప్ ప్లేస్ కు చేర్చాయి. ఇక ఇప్పుడు జాన్వీ కపూర్ తన కెరీర్‌ను అదే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ విషయంపైనే ఇప్పుడు చర్చ జరుగుతోంది. బాలీవుడ్ లో ఇప్పటికే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ పై పూర్తి దృష్టి సారించినట్లు అర్థమవుతోంది. తెలుగులో ఆమె తొలి చిత్రం దేవర కాగా.. అందులో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి మంచి గుర్తింపు అందుకుంది. డెబ్యూతో హిట్ కూడా సాధించారు. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది చిత్రంలో కూడా జాన్వీ హీరోయిన్ గా ఎంపిక కావడం విశేషం. దేవర షూటింగ్ లోనే ఆఫర్ రావడం గమనార్హం.పెద్ది మూవీ ఇప్పుడు విడుదలకు సిద్ధమవుతుండగా, టాలీవుడ్ లో ఆమెకు అవకాశాలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. అయితే జాన్వీ కపూర్ భవిష్యత్తులో మరిన్ని పాన్ ఇండియా స్టార్ హీరోలతో పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా అల్లు అర్జున్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో నటించాలని ఆమె ఆసక్తి చూపుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే అల్లు అర్జున్ తో ఓ ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయని, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రంలో జాన్వీ కనిపించనుందని టాక్ వినిపిస్తోంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com